ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -222 | పేజీలు - 12 వెల - 03/- | శనివారం 22 నవంబర్ 2025

# ఇండియా కూటమిలో తీవ్ర సంక్షోభం..

## కాంగ్రెస్‌పై మిత్రపక్షాల ఫైర్

- %బీహార్ ఎన్నికల ఫలితాలతో ఇండియా కూటమిలో తీవ్ర సంక్షోభం
- కాంగ్రెస్ నాయకత్వం, వ్యూహాలపై మిత్రపక్షాల బహిరంగ విమర్శలు
- కూటమి పనితీరుపై జేఎంఎం, శివసేన, ఎస్పీల తీవ్ర అసంతృప్తి
- కాంగ్రెస్ తన వైఖరి మార్చుకోవాలని భాగస్వామ్య పక్షాల డిమాండ్
- కూటమి భవిష్యత్తుపై నెలకొన్న తీవ్ర అనిశ్చితి


2లో.

# మెక్సికో సుందరికి మిస్ యూనివర్స్ కిరీటం


## విజేతగా నిలిచిన ఫాతిమా బోష్

- థాయ్‌లాండ్‌లో ఘనంగా జరిగిన 74వ విశ్వసుందరి పోటీలు
- గతేడాది విజేత విక్టోరియా చేతుల మీదుగా కిరీటాన్ని అందుకున్న ఫాతిమా బోష్
- రిహార్సల్స్ సమయంలో వాకౌట్‌తో వార్తల్లో నిలిచిన వైనం





# మూడేళ్లలో 17 లక్షలఇళ్ళు



- కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు
- యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై ఆరా
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు
- మత్స్యకారులకు బాబు శుభాకాంక్షలు

**అమరావతినవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు. తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయని గుర్తుచేశారు. మిగతా 2లో...

# ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతలు రద్దు

- ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్
- అభ్యసన ఫలితాల మెరుగుపైనే దృష్టి పెట్టాలని మంత్రి లోకేశ్ సూచన
- ఏపీటీఎఫ్ నేతలతో సమావేశమై సమస్యలు విన్న మంత్రి
- పాత పెన్షన్, తెలుగు మీడియం కొనసాగింపుపై సంఘం వినతి
- అన్ని డిమాండ్లను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని లోకేశ్ హామీ



2లో.

# తేజస్ క్రాష్..

- దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన యుద్ధ విమానం
- ప్రదర్శన ఇస్తుండగా జరిగిన ప్రమాదంలో పైలట్ మృతి
- ఘటనను అధికారికంగా ధ్రువీకరించిన భారత వాయుసేన


2లో.

# అమల్లోకి నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు



- కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏడాదికే గ్రాట్యుటీ పొందే అవకాశం
- ఐటీ ఉద్యోగులకు ప్రతినెలా 7వ తేదీలోపు జీతాలు తప్పనిసరి
- గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు తొలిసారిగా సామాజిక భద్రత కల్పన
- ప్రతి ఉద్యోగికి అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వడం ఇకపై తప్పనిసరి

**నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** దేశంలోని కోట్లాది మంది ఉద్యోగుల సంక్షేమం, భద్రతను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న 29 పాత కార్మిక చట్టాలను ఏకీకృతం చేస్తూ రూపొందించిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను శుక్రవారం నుంచి అమలులోకి తీసుకొచ్చింది. వేజెస్ కోడ్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, సోషల్ సెక్యూరిటీ కోడ్, మిగతా 2లో...

# మద్యం కేసు నిందితులకు మరోసారి చుక్కెదురు

- డిసెంబర్ 5 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు
- నిందితులను కోర్టు నుంచి జైలుకు తరలించిన అధికారులు



**అమరావతినవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసుకు సంబంధించి నిందితుల రిమాండ్ గడువు శుక్రవారంతో ముగియడంతో, అధికారులు వారిని కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం, డిఫాల్ట్ బెయిల్ పొందిన వారిని మినహాయించి మిగతా నిందితులందరికీ డిసెంబర్ 5 వరకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా 2లో...

# నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు

## ఈ-కార్ రేసు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్న కేటీఆర్

- కడియంను కాపాడేందుకే దానం నాగేందర్ తో రాజీనామా చేయించే ప్రయత్నం అని ఆరోపణ
- అనర్హత వేటు తప్పించుకునేందుకే ప్రభుత్వం ఎత్తుగడ
- ముందు జీహెచ్ఎంసీ ఎన్నికలు, తర్వాతే ఉపఎన్నికలు అని జోస్యం


2లో.

# కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

## ి: సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ

- ట్రైబ్యునల్ ముందు ప్రభుత్వ వాదనలు బలహీనంగా ఉన్నాయని విమర్శ
- తెలంగాణ డిమాండ్లు, ఆల్మట్టి ఎత్తు పెంపుపై తీవ్ర ఆందోళన
- ఒక్క టీఎంసీ నీరు తగ్గినా టీడీపీ ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిక

**అమరావతినవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్- (కేడబ్ల్యూడీటీ-) ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తమమిగతా 2లో...



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము


2లో.

సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికిన టీటీడీ
వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించిన రాష్ట్రపతి

## మద్యం కేసు నిందితులకు మరోసారి చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు, ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, అనిల్ చోక్రా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్యను విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు తరలించారు. మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్‌ను గుంటూరు జైలు నుంచి తీసుకొచ్చి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితుల రిమాండ్ ముగియడంతో తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ నెలకొనగా, న్యాయస్థానం రిమాండ్‌ను పొడిగించడంతో వారు తిరిగి జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున రిమాండ్ పొడిగించాలని దర్యాప్తు సంస్థలు కోరినట్లు తెలుస్తోంది.

## నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు

### ఈ-కార్ రేసు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్న కేటీఆర్

**నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):**

సీఎం రేవంత్ రెడ్డికి తనను అరెస్ట్ చేసే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వంపై, కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ-కార్ రేసు కేసులో ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. నేను ఏ తప్పు చేయలేదు. అందుకే లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నా" అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరిని కాపాడేందుకే దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒకవేళ స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రభుత్వం పరువు పోతుందని, ఆ ముప్పు నుంచి తప్పించుకోవడానికే కాంగ్రెస్ ఈ రాజీనామా డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ముందుగా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఉపఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు.

రాష్ట్రంలో ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయని, ఆ తర్వాతే ఉపఎన్నికలు జరుగుతాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఆయన విమర్శించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):**



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉదయం పద్మావతి అతిథి గృహం నుంచి బయలుదేరిన ఆమె, తిరుమల సంప్రదాయం ప్రకారం తొలుత శ్రీ భూ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మహాద్వారం వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించుకున్న అనంతరం రాష్ట్రపతి గర్భాలయంలోకి ప్రవేశించి శ్రీవారి మూలవిరాట్టును దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్, ఈవో కలిసి శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, 2026 టీటీడీ క్యాలెండర్, డైరీలను అందజేశారు. గురువారమే తిరుపతికి చేరుకున్న రాష్ట్రపతి, మొదట తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకున్న ఆమెకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్ 2025ను ఆమె ప్రారంభించనున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాలలో ఆమె పాల్గొంటారు.

## మూడేళ్లలో17 లక్షలఇళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని పేర్కొన్నారు దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా ఇచ్చినట్లు తెలిపారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించినట్లు వివరించారు. ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మరోవైపు టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్దిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.

## ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతలు రద్దు

అమరావతి**నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇకపై బోధనపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, వారికి ఎలాంటి బోధనేతర పనులు అప్పగించబోమని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ నేతృత్వంలోని ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో వచ్చే నెలలో నిర్వహించే 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం)' మినహా ఉపాధ్యాయులకు ఇతర పనులేవీ ఉండవని హామీ ఇచ్చారు. డీఈఓ, ఎంఈఓలు కూడా కేవలం అభ్యసన ఫలితాలపైనే దృష్టి కేంద్రీకరించాలని, వారికి సర్వీస్ రూల్స్ వంటి బాధ్యతలు అప్పగించబోమని తేల్చిచెప్పారు. కడపలో విజయవంతమైన 'మోడల్ స్మార్ట్ కిచెన్ల'ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత 17 నెలల్లో ఉపాధ్యాయ సంఘాలు తన దృష్టికి తెచ్చిన 423 సమస్యల్లో ఇప్పటికే 200 పరిష్కరించామని, మరికొన్ని పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

## అమల్లోకి నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు

ఆక్యుపేషనల్ సేఫ్టీ కోడ్ అనే ఈ నాలుగు సంస్కరణలు వ్యవస్థీకృత, అసంఘటిత రంగాల్లోని కార్మికులకు సమగ్రమైన రక్షణ కవచాన్ని అందించనున్నాయి. ఈ కొత్త నిబంధనలు ఉద్యోగ భద్రత, సకాలంలో వేతనాలు, సామాజిక భద్రత, మహిళల సాధికారత వంటి అంశాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

సంక్లిష్టంగా, బహుళ నిబంధనలతో ఉన్న 29 వేర్వేరు చట్టాల స్థానంలో కేవలం 4 కోడ్‌లను తీసుకురావడం ద్వారా ప్రభుత్వం కార్మిక చట్టాల వ్యవస్థను సరళీకృతం చేసింది. దీనివల్ల ఉద్యోగులకు తమ హక్కులపై స్పష్టత లభించడంతో పాటు, యాజమాన్యాలకు కూడా నిబంధనల పాటింపు (కాంప్లయన్స్) సులభతరం అవుతుంది. ముఖ్యంగా, ఇప్పటివరకు చట్టపరమైన గుర్తింపు లేని గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లను (ఓలా, ఉబర్, స్విగ్గీ వంటి యాప్ ఆధారిత సంస్థల్లో పనిచేసేవారు) తొలిసారిగా చట్ట పరిధిలోకి తీసుకురావడం ఈ సంస్కరణల్లో కీలకమైన మైలురాయి.

## మెక్సికో సుందరికి మిస్ యూనివర్స్ కిరీటం



### విజేతగా నిలిచిన ఫాతిమా బోష్

**నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):**

మిస్ యూనివర్స్ 2025 పోటీల్లో మెక్సికోకు చెందిన ఫాతిమా బోష్ విశ్వసుందరి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. థాయ్‌లాండ్‌లో అట్టహాసంగా జరిగిన 74వ మిస్ యూనివర్స్ ఫైనల్స్‌లో ఆమె విజేతగా నిలిచారు. గతేడాది విశ్వసుందరి, డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా క్జార్ థెల్విగ్.. ఫాతిమాకు కిరీటాన్ని అలంకరించారు. పోటీల ఆరంభం నుంచే ఫేవరెట్‌గా ఉన్న ఫాతిమా తన అందం, ప్రతిభతో న్యాయనిర్ణేతలను మెప్పించారు. 25 ఏళ్ల ఫాతిమా బోష్‌కు స్వదేశంలో, అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. ఈ ఏడాది సెప్టెంబరులో ఆమె మిస్ యూనివర్స్ మెక్సికో 2025గా ఎంపికై, విశ్వవేదికపై తన దేశానికి ప్రాతినిధ్యం వహించారు. అయితే, ఈ పోటీలకు ముందు జరిగిన ఒక సంఘటన ఆమెను వార్తల్లో నిలిపింది.

రిహార్సల్స్ సమయంలో థాయ్‌లాండ్‌కు చెందిన ఓ పేజెంట్ డైరెక్టర్ తనపై కేకలు వేశారనే ఆరోపణలతో ఫాతిమా ఈవెనింగ్ గౌన్, హీల్స్‌తోనే వేదిక నుంచి వాకౌట్ చేశారు. ఈ ఘటన ఆన్‌లైన్‌లో పెద్ద చర్చకు దారితీసింది. అయినప్పటికీ ఆమె వెంటనే సంయమనం పాటించి తిరిగి రిహార్సల్స్‌లో పాల్గొన్నారు. తన వృత్తి నిబద్ధతను చాటుకుని, చివరికి విశ్వసుందరి కిరీటాన్ని గెలుచుకుని అందరి మన్ననలు పొందారు.

## ఇండియా కూటమిలో తీవ్ర సంక్షోభం..

### కాంగ్రెస్‌పై మిత్రపక్షాల ఫైర్

**నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):**

బీహార్ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం 'ఇండియా' కూటమిలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఓటమి తర్వాత కాంగ్రెస్ నాయకత్వం, కూటమి అనుసరించిన వ్యూహాలపై భాగస్వామ్య పక్షాలు బాహాటంగానే ప్రశ్నలు సంధిస్తున్నాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూటమి నుంచి వైదొలిగే అంశాన్ని కూడా పరిశీలిస్తుండటంతో కూటమి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. బీహార్ ఎన్నికలకు ముందే సీట్ల పంపకాల్లో తమను పక్కన పెట్టారని ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ఆరోపిస్తూ కూటమి నుంచి బయటకు వచ్చింది. తమను కేవలం జూనియర్ భాగస్వాములుగా చూస్తున్నారని, సమాన గౌరవం ఇవ్వడం లేదని జేఎంఎం నేతలు విమర్శిస్తున్నారు.

మరోవైపు, బీహార్ ఫలితాలు కూటమికి ఒక మేల్కొలుపు కావాలని శివసేన (యూబీటీ) వ్యాఖ్యానించింది. కాంగ్రెస్ పార్టీ కొన్ని రాష్ట్రాల్లో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వల్లే నష్టం జరిగిందని, మిత్రపక్షాలతో సరైన సమన్వయం లోపించిందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. కూటమిలో తీవ్రమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు.

ఇక, బీహార్‌లో ఒంటరిగా పోటీ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిర్ణయమే సరైందని తాజా పరిణామాలతో స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పార్టీ సంస్థాగత విధానాలను ప్రక్షాళన చేయాలని, పారదర్శకమైన నిర్ణయాలు తీసుకోవాలని మిత్రపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయ విశ్లేషకుల ప్రకారం, ఇది ఇండియా కూటమికి ఒక నిర్ణయాత్మక ఘట్టం. నాయకత్వ సంక్షోభంలో ఉన్న కూటమిలో కొనసాగాలా? లేక సొంత మార్గం చూసుకోవాలా? అనే దానిపై ప్రాంతీయ పార్టీలు ఆలోచిస్తున్నాయి. మొత్తం మీద, బీహార్ ఓటమి ఇండియా కూటమిలో ఒక పెద్ద గుర్తింపు సంక్షోభాన్ని సృష్టించింది.

## కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

(మొదటి పేజీ తరువాయి)



రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు. ట్రైబ్యునల్ ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన తుది వాదనలను బలంగా వినిపించి, ఏపీకి జరగబోయే నష్టాన్ని నివారించాలని సూచించారు.

ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని జగన్ ఆరోపించారు. "ప్రభుత్వం ట్రైబ్యునల్ ముందు బలహీనమైన వాదనలు వినిపిస్తోంది. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉంది" అని లేఖలో పేర్కొన్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.16 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు అవసరమైన భూసేకరణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఖరి సరిగా లేకపోవడం వల్లే పొరుగు రాష్ట్రాలు ఏపీకి నష్టం కలిగించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు. 1996లో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనులు మొదలయ్యాయని, అప్పుడు రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా ఆయన పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ అనుమతి ఇచ్చిందని, 2014లో కూడా టీడీపీ ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు.

"ఈ కీలక తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాలపై మన హక్కులను కాపాడాలి. బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర జలాల్లో ఒక్క టీఎంసీ తగ్గినా, అందుకు టీడీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని జగన్ తన లేఖలో స్పష్టం చేశారు.



## తేజస్ క్రాష్..

**నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):**

దుబాయ్ ఎయిర్ షోలో ప్రదర్శన ఇస్తుండగా భారత వాయుసేనకు చెందిన తేజస్ యుద్ధ విమానం ప్రమాదానికి గురైందని, ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. పైలట్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, పైలట్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపింది. ప్రమాదానికి గల కారణాలను నిగ్గు తేల్చేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు వెల్లడించింది.

ప్రపంచంలోని అతిపెద్ద ఏవియేషన్ ప్రదర్శనలలో ఒకటైన దుబాయ్ ఎయిర్ షోలో ఏరియల్ డిస్‌ప్లే ఇస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తేజస్ యుద్ధ విమానానికి సంబంధించి ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం. 2001లో తొలిసారి గాల్లోకి ఎగిరినప్పటి నుంచి సుమారు 23 ఏళ్ల చరిత్రలో మొదటి ప్రమాదం 2024 మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. అయితే ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు. తేజస్ 4.5వ తరం, అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పనిచేయగల మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. ఇది వైమానిక దాడులు, క్లోజ్ కంబాట్, భూమిపై దాడి వంటి పలు రకాల పాత్రలను సులభంగా నిర్వహించగలదు. ఈ దుర్ఘటనతో దుబాయ్ ఎయిర్ షోలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి రాక

**పటిష్టమైన భద్రత ఏర్పాట్లు**


**పర్యటన ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలి**


**అందరి సమన్వయంతో విధులు నిర్వహించాలి**

**పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేసిన**

**అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షిమోషి**

**జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్**





**శ్రీ సత్యసాయి ప్రతినిధి, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):**

శ్రీ సత్య సాయి బాబా శతజయంతోత్సవాల నేపథ్యంలో నేడు పుట్టపర్తిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, పర్యటించనున్నారు. వీరి భద్రతా ఏర్పాట్ల గురించి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన, ట్రైనీ ఐపీఎస్ లతోపాటు, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పిలు, సిఐ, ఎస్ఐలకు, అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షిమోసి ఐపీఎస్ , జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించి భద్రతపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ కార్యాలయ సమీపంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ఆవరణంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు బ్రీఫింగ్ చేశారు.

**రోడ్డు మార్గం గుండా వెళ్లే పాయింట్లలో జాగ్రత్త**

అనంతపురం రేంజ్ డిఐజి ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ నేడు ఉదయం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతితో పాటు , సీఎం, సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు హాజరవుతారన్నారు. అదేవిధంగా ఆదివారం ఉదయం హిల్ వ్యూ స్టేడియంలో జరిగే కార్యక్రమాలలో కూడా ఉపరాష్ట్రపతి ముఖ్యమంత్రి పాల్గొంటారని భద్రత ఏర్పాట్లపై ఆయా సెక్టార్ ఇన్చార్జిలకు బ్రీఫింగ్ చేశారు. సత్యసాయి విమానాశ్రయంలో బందోబస్తు ఏర్పాట్లు, కాన్వాయ్ వెళ్లే రోడ్డు మార్గం, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్స్ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. విమానాశ్రయం నుండి వెళ్లే రోడ్డు మార్గం కాన్వాయి, పుట్టపర్తిలోని సాయి కుల్వంత్ హాల్ వెళ్లే సమయంలో బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేసిన పాయింట్లలో జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. అందరూ బాధ్యతగా పని చేయాలన్నారు.

**ప్రతి ఒక్కరినీ డి ఎఫ్ ఎం డి ద్వారా తనిఖీలు చేసి లోపలికి పంపాలి**

ఎయిర్ పోర్టు దగ్గర, కాన్వాయ్, పబ్లిక్ గ్యాలరీలు, పార్కింగ్ ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరినీ డి ఎఫ్ ఎం డి ద్వారా తనిఖీలు చేసి లోపలికి పంపాలని సూచించారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. అందరూ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఆదివారం సాయంత్రం వరకు కేటాయించిన విధులలో ఉంటూ వేడుకలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని వారు సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ లు, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు,సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటాం

**- రాష్ట్ర వైసీపీ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి**



ఎమ్మిగనూరు, నవంబర్, 21,(రిపబ్లిక్ న్యూస్): నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 19వ వార్డుల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఏర్పరిచిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను టిడిపి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రయత్నాలను నిరసిస్తూ ఈ సంతకాల సేకరణ చేపట్టారు.సేకరించిన సంతకాల పుస్తకాలను ఎమ్మిగనూరు పట్టణ 19వ వార్డు వైసిపి నాయకులు వడ్డే పెద్ద రంగన్న,దారాల శ్రీను,గోకారి కార్యకర్తలతో కలిసి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన మహా సభకు పీఠాధిపతి ఆహ్వానం





**ఎమ్మిగనూరు, నవంబర్, 21,(రిపబ్లిక్ న్యూస్):**
ఈ నెల 13 వ తారికున ఎమ్మిగనూరు పట్టణం తేరుబజారు నందు జరుగు హిందు సమ్మేళనం మహా సభకు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వాములవారి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థల ని ముఖ్య అథితులుగా ఆహ్వానం తెలుపడానికి మఠాధీశు లవారిని కలసిన ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి నాయకులు...స్వామివారు అక్షింతలు ప్రసాదం ఇచ్చి అందరినీ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం సందర్భంగా బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ మరియు దయాసాగర్ మాట్లాడుచూ 13 న జరిగే హిందు సమ్మేళనం మహా సభకు దాదాపుగా 10 వేలమంది హాజరవుతారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ మరియు విహెచ్పి నాయకులు నక్కలమిట్ట నరసప్ప, నాగేశప్ప, రామలింగప్ప, వీరేష్ అలాగే బిజెపి నాయకులు రామన్న గౌడు, శిల్పి భాస్కర్ మరియు సొషల్ మీడియ కన్వీనర్ దండు వీరేశ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన సదస్సు

**- ఏవో శివశంకర్**





**ఎమ్మిగనూరు, నవంబర్, 21,(రిపబ్లిక్ న్యూస్):**
మండలం విద్యార్థులకు నేల ఆరోగ్యలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయం నందు పీఎంఎస్ హెచ్ ఆర్ ఐ ఎస్ హెచ్ ఆర్ ఐ - ఎస్ ఎస్ హెచ్ పి పథకం క్రింద పాఠశాలయందు నేల ఆరోగ్యముపై మండల వ్యవసాయ అధికారి శివశంకర్ అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతు విద్యార్థులకు నేల ఆరోగ్యము, భూసార పరీక్షల ఆవశ్యకత, మట్టి నమూనాలను తీయు పద్ధతిని చూపించి, భూసార పరీక్ష చేయించుకోవడంలో ఉన్న లాభాలను విద్యార్థులకు తెలియజేయడమైనది పీఎం శ్రీ - ఎస్ఎస్ హెచ్పి ప్రోగ్రామ్ కింద విద్యార్థులు 50 మట్టి నమూనాలను సేకరించి వారి పాఠశాల యందు విద్యార్థులే పరీక్ష చేసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వారు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రహిమాన్ భాష , సైన్స్ టీచర్ హరీష్ కుమార్, భూసార పరీక్షా కేంద్రము నందు పనిచేస్తున్నటువంటి వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ పి.అశోక్ వర్ధన్ రెడ్డి, వ్యవసాయ అధికారులు- ఇందుమతి, నవీన, లావణ్య, కిరణ్ కుమార్, కె.వి.కె బనవాసి శాస్త్రవేత్త తేజ, ఏటీఎం- ఏటీఎం రామాంజినేయులు, పాల్గొన్నారు

## కె. నాగలాపురం పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వార్షిక తనిఖీ

**రికార్డుల పరిశీలన, పెండింగ్ కేసుల పురోగతి సమీక్ష విజిబుల్ పోలీసింగ్, సైబర్ అవగాహనపై దృష్టి పెట్టాలని ఆదేశాలు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం కె. నాగలాపురం పోలీస్‌స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేసి, స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి తదితర అంశాలను సమీక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, డ్రంకెన్ డ్రైవ్ మరియు ఒపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేధించి రికవరీలు చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని ఎస్పీ తెలిపారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సైబర్ నేరాలు మరియు మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.తనిఖీ అనంతరం ఎస్పీ కె. నాగలాపురంలోని శ్రీ సుంకులమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, డిసిఆర్‌బి సిఐ గుణశేఖర్ బాబు, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరి : అవగాహనతో పాటు రోజాపువ్వుల పంపిణీ

**కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ నేతృత్వంలో హెల్మెట్ లేని వారికి జరిమానాలు, హెల్మెట్ వేసుకున్న వారికి అభినందనలు**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
కర్నూలు లో ద్విచక్ర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, డిఎస్పీ బాబు ప్రసాద్ సూచనలతో కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు. శుక్రవారం ఉదయం రాజ్ విహార్, సి. క్యాంప్ ప్రాంతాల్లో జరిగిన ప్రత్యేక తనిఖీలలో హెల్మెట్ ధరించిన వారికి రోజా పువ్వులు ఇచ్చి అభినందించారు. రికార్డులు లేని వాహనాలకు జరిమానాలు విధించగా, హెల్మెట్ లేకపోయినవారిని ఆపి అరగంట సమయం ఇచ్చి



హెల్మెట్ తెప్పించిన తరువాతే వారిని పంపించారు.హెల్మెట్ ధరించని 50 మంది ప్రయాణికులపై ఒక్కొక్కరికి రూ. 1035 చొప్పున జరిమానాలు విధించినట్లు సీఐ తెలిపారు.అతి వేగం,



హెల్మెట్ వినియోగం లేకపోవడం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తన భద్రతను కాపాడుకోవాలని సీఐ మన్సురుద్దీన్ సూచించారు.

# హైదరాబాద్‌లో జగన్ షో ఫ్లాప్ అనుకున్నంత రక్తికట్టలేదు

## -కోర్టు హాజరు నాటకంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న ప్రయత్నం విఫలం

**- వైసీపీ క్యాడర్ నుండి కూడా స్పందన లేకపోవడం గమనార్హం**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పాలు కుర్తి తిక్కారెడ్డి ఆరోపిస్తూ తెలిపారు వైసీపీ అధ్యక్షులు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి హైదరాబాదులో నాంపల్లి సీబీఐ కోర్టులో హాజరవ్వడం కోసం చేసిన ప్రచారం, ప్రదర్శనలు అనుకున్నంత ప్రభావం చూపలేదని అన్నారు. జగన్ గతంలో ఈడీ, సీబీఐ కేసుల్లో జైలు జీవితం గడిపి బెయిలుపై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ, 5 సంవత్సరాలు 8 నెలలు కేసుల విచారణకు హాజరు కాకుండా సాకులు చెబుతూ తప్పించుకుంటూ వచ్చారని తిక్కారెడ్డి ఎద్దేవా చేశారు. చివరకు నిన్న కోర్టుకు హాజరు కావాల్సి రావడంతో, దీన్ని కూడా రాజకీయ నాటకంలా మలచే ప్రయత్నం చేశారని విమర్శించారు.జగన్ కోర్టులో వ్యక్తిగత హాజరుకు మినహాయింపు పొందేందుకు తన అనుచరులను భారీగా హైదరాబాదుకు రప్పించాలని వైసీపీ ప్రయత్నించినప్పటికీ, పోలీసులు తీసుకున్న కట్టుదిట్టమైన చర్యలతో ఆ ప్రయత్నం విఫలమైందని తెలిపారు. వచ్చిన కొద్దిమంది



కూడా జగన్ కోర్టులోకి వెళ్లగానే చెదిరిపోయారని, వారు 'పేయిడ్ ఆర్టిస్టుల్లా' వచ్చి వెళ్లిపోయినట్లు కనిపించిందని అన్నారు.జగన్ ఎక్కడికి వెళ్లినా అదే 'రఫా రపా' స్లోగన్లు పార్టీకి, కార్యకర్తలకు కూడా పెళ్లికి%-%చావుకీ ఒకే మేళం అన్నట్లు ప్రవర్తన కనిపించింది అని ఆయన ఎద్దేవా చేశారు. ఓదార్పు యాత్ర, జైలు యాత్ర తర్వాత ఇప్పుడు 'కోర్టు యాత్ర' కూడా ప్రజలను ఆకట్టుకోలేదని అభిప్రాయపడ్డారు.జగన్ తన పాలనా కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, అవి కూడా తనకు అనుకూలంగా పనిచేయాలన్న ధోరణితో వ్యవహరించారని, ఇంకా అదే ధోరణిని కొనసాగిస్తూ న్యాయవ్యవస్థను కూడా అవహేళన చేసినట్లు ప్రవర్తిస్తున్నారని తిక్కారెడ్డి ఆరోపించారు. 151 సీట్ల నుండి 11 సీట్లకు పడిపోయింది ప్రజల తీర్పే. కేసులు ఉన్నవారు కోర్టులను గౌరవించి విచారణకు సహకరించాలని తప్ప, రాజకీయ నాటకాలు ఆడుతూ వ్యవస్థలను భయపెట్టే ప్రయత్నం మానుకోవాలి" అని సూచించారు.

# పత్తికొండలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

## జై ఎన్టీఆర్ నినాదాలతో మార్మోగిన ఏడవలి గ్రామం

**తెలుగు జాతి గర్వం ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత**

**- ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి పిలుపు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
పత్తికొండ నియోజకవర్గంలోని మద్దికెర మండలం ఏడవలి గ్రామంలో ప్రజానాయకుడు, తెలుగు జాతి గర్వకారణం, దివంగత మహానేత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే శ్యామ్ కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎన్టీఆర్ ఒక నాయకుడు మాత్రమే కాదు ఒక యుగం. ఒక ప్రజా హృదయం అని స్మరించుకున్నారు.పేదల కోసం జీవించిన మహానాయకుడు ఎన్టీఆర్ చూపించిన మార్గమే తెలుగుదేశం పార్టీకి నేటికీ దిక్సూచి అని పేర్కొన్నారు. అన్నదానం, ఆత్మగౌరవం, పేదలకు గౌరవం ఇచ్చే పాలను ఇవన్నీ ఎన్టీఆర్ స్వప్నాలు అని, ఆ ఆశయాలను నెరవేర్చడం ప్రతి తెలుగువానికీ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.విగ్రహ ఆవిష్కరణతో ఏడవలి గ్రామం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజనులు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై ఎన్టీఆర్" నినాదాలతో పరిసరాలను మార్మోగించారు.
గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహం భవిష్యత్ తరాలకు ఆయన సేవలు, త్యాగాలు, తెలుగు జాతి కోసం చేసిన మహత్తర కృషికి చిరస్థాయి స్ఫూర్తిగా నిలుస్తుందని నాయకులు తెలిపారు.

# ఫిజియాలజీ పట్టు సాధిస్తే అన్ని వైద్య విభాగాల్లో రాణించగలరు

**ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ**

**కెఎంసీ ఫిజియాలజీ వారోత్సవాల ముగింపు సభలో నిపుణుల ఉపన్యాసాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
కర్నూలు మెడికల్ కాలేజీలో ఈ నెల 17 నుండి 21 వరకు నిర్వహించిన ఫిజియాలజీ వారోత్సవాలు శుక్రవారం ముగిశాయి. న్యూ లెక్చరర్ గ్యాలరీలో జరిగిన ముగింపు కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, మానవ శరీర అంతర్గత నిర్మాణాలు ఆరోగ్యంగా ఉంటే రోగాలు దూరంగా ఉంటాయని తెలిపారు. ఫిజియాలజీపై బలమైన పట్టు సాధిస్తే అనాటమీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, పెథాలజీ, మెడిసిన్‌తో పాటు అన్ని క్లినికల్ విభాగాల్లో రాణించగలరని ఆమె సూచించారు. మైపర్ విద్యాసంస్థల అధినేత డా. ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మనిషి బాహ్య పరిసరాలు కూడా అనుకూలంగా ఉంటే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని చెప్పారు. ఫిజియాలజీ అధ్యయనం



కొత్త వ్యాధులపై నిఘా కొనసాగించడానికి ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఫిజియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ సుధారాణి మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా పోస్టర్ ప్రజెంటేషన్లు, క్విజ్ ప్రోగ్రాములు, అవగాహన సదస్సులు నిర్వహించామని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. కెఎంసీ ఫౌండర్ డా. వెంకట రామయ్య విగ్రహానికి పూలమాల వేసి సేవలను స్మరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డా. సాయి సుధీర్, డా. విజయ్ ఆనంద్ బాబు, డా. సింధియా శుభప్రద, విభాగ ఉపాధ్యాయులు డా. రాధిక, డా. ఎలిజబెత్, డా. లక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. ఉమామహేశ్వరి, డా. తులసి, డా. సురేష్, పీజీలు, సిబ్బంది పాల్గొన్నారు.





# వారసత్వ స్ఫూర్తితో ముందుకెళ్దాం

## -పురావస్తు శాలల శాఖ సంచాలకులు స్వామి నాయక్







**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** పురావస్తు ప్రదర్శన శాలల శాఖ, ఇంటాక్ ల ఉమ్మడి ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు పద్య పఠన పోటీలను పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు పురావస్తు ప్రదర్శన శాల నందు జరిగాయి. ముఖ్య అతిథులుగా ఇంటాక్ సభ్యులైన న్యాయ నిర్ణేతలు షేక్ రియాజుద్దీన్ అహమ్మద్, డాక్టర్ జుటూరు షరీఫ్, డా. సిగిలిరేవు రామాంజినేయులు, టి.వి. రెడ్డి, ప్రముఖ రచయిత డాక్టర్ పతికి రమేష్ నారాయణ, కసిరెడ్డి శ్రీనివాస రెడ్డి, డా. గిరిధర ప్రసాద్ రాయ్, యాడికి సూర్యనారాయణ రెడ్డి, ఒంటెద్దు రామలింగారెడ్డి, అశోకవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

ఈ సందర్భముగా సభాధ్యక్షుడు రామ కుమార్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి పద్యం మూలమని, పద్యంతో భావ వ్యక్తీకరణ చేయడం ద్వారా భాషా సౌంధ్యం పెరుగుతుందన్నారు. తమ సంస్థ సాహిత్య కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందన్నారు. వారసత్వ మంటే కేవలం కట్టడాలు మాత్రమే కాక, భాష కూడానని, భాష ఒక సజీవ నదీ ప్రవాహం లాంటిదని పేర్కొన్నారు. అయితే భాష కూడా ఒక తరం నుండి మరియొక తరానికి అలాగే ప్రవహిస్తుందని తెలుపుతూ ప్రతి ఒక్కరు తమ మాతృభాషను కాపాడుకోవడమే కాక అందులో నైపుణ్యాన్ని పొందాలని తెలిపారు.

**ప్రాచీన హెూదా తీసుకు రావడంలో అత్యంత కీలక పాత్ర**

ఆనంతరం సహాయ సంచాలకులు స్వామి నాయక్ మాట్లాడుతూ తెలుగు భాషకు పద్యాలనేవి ప్రాణం లాంటివని, చిన్నప్పుడు అమ్మ పాడి జోల పాటలతోనే మనకు భాషా పద్యాలతో అనుబంధం ఏర్పడుతుందని తెలియజేశారు. చదువుకుంటున్నప్పుడే పద్యాలను గూర్చి తెలుసుకుంటామని, తెలుగు భాషామాధుర్యం పద్యాలలోనే ఉన్నదని గొప్ప తెలుగు కవులైన అల్లసాని పెద్దన, నంది తిమ్మన, వేమన, గురజాడ, గిడుగు రామమూర్తి పంతులు, శ్రీశ్రీల గురుంచి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో భాషను ముందుకు తీసుకు వెళ్ళవలసిన భాధ్యత నేటి తరంపై ఉన్నదని తెలిపారు. ఇదే సందర్భంలోనే తెలుగు భాషకు ప్రాచీన హెూదా తీసుకురావడంలో రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనల శాఖ విశేషంగా కృషి చేసిందన్నారు.తొలి తెలుగు శాసనాలైన కలిమళ్ళ, ఎర్రగుడిపాడు, మాలపాడు, అమరావతి శాసనాలను కేంద్ర ప్రభుత్వంకు పంపి ప్రాచీన హెూదా తీసుకు రావడంలో అత్యంత కీలక పాత్రను పోషించినదని తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు పద్య పఠన పోటీలు ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులు అత్యద్భుతంగా పురాణ ఇతిహాసాల నుండి పద్యాలు, చందస్సు, యతి, ప్రాసతో కూడిన సాహితీ పద్యాలు, వేమన పద్యాలు, సుభాషితాలు ఆలపించారు. హిందీ భాషా పద్యాలు కూడా పాడారు. పోటీలు ఆద్యంతం ఉత్కంఠముగా, ఉత్సాహముగా జరిగినవి, న్యాయ నిర్ణేతలు పోటీదారులందరీ పద్యాలను నోట్ చేసుకొని విజేతలను నిర్ణయించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఇంటాక్ కో కన్వీనర్ పీడతల కృష్ణమూర్తి సంపూర్ణముగా సమన్వయం చేసుకొని విజయవంతముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు, టీచర్స్, పురావస్తు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఉన్న ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఉండాలి

### పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించండి -మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

### పీఎం సూర్య ఘర్, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లు, తృప్తి క్యాంటీన్ల పై సమీక్ష



**అనంతపురం రామ్ నగర్, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** అవకాశం ఉన్న ప్రతి ఇంటి మీద పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కనిపించాలని మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా పీఎం సూర్య ఘర్, స్ట్రీట్ ఫుడ్స్, తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటి వరకు ఎంత మంది పీఎం సూర్య ఘర్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.. ఎంత మంది యూనిట్స్ ఏర్పాటు చేసుకున్నారన్నది ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ప్రతి గృహ వినియోగదారునికి ఈ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా దీని పై అందిస్తున్న సబ్సిడీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ ద్వారా గృహానికి అవసరమైన విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవచ్చున్నారు. దీని వలన విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గుతాయన్నారు. అదనపు వాట్ ల సామార్థ్యంతో ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చున్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరాలకు సహాయం చేయనున్నట్టు చెప్పారు. అనంతపురం నగరంలో ఈ క్యాంటీన్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికల గురించి చర్చించారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారన్నది తెలుసుకున్నా. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు.





**గుత్తి నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తిలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి కన్వీనర్ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, ఆరుగురు బ్రాహ్మణ జంటలకు వస్త్రదానం చేశారు.అలాగే పేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ రమణ రాజేంద్ర పవన్ కుమార్ యాదవ్ చేశారు.అలాగే ఆలయం కమిటీ వారు 100 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కన్వీనర్ రమణ మాట్లాడుతూ సత్యసాయి అని పలికితే అంతా మంచి జరుగుతుందని, బాబా ఎప్పుడు అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయని తెలుపుతూ ఉండేవారని తెలిపారు.అనంతరం గౌతమి గాయత్రి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ రమణ, భజన కో ఆర్డినేటర్ వీరనారాయణ, సభ్యులు విశ్వనాథ్, రాజేంద్ర, సత్యనారాయణ రెడ్డి, అరుణమ్మ, వసుందరమ్మ,భారతి,సువర్ణమ్మ, మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్, భక్తులు,భక్తాదులు పాల్గొన్నారు.

# అహెూబిలం భద్రత బలోపేతం - సంయుక్త సమీక్షలో కీలక నిర్ణయాలు

**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోలోని అహెూబిలంలో ఆళ్ళగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ వారి పర్యవేక్షణలో పోలీసు శాఖ, అటవీ శాఖ, అహెూబిలం దేవాలయం నిర్వహణ కలిసి ఒక సమగ్ర భద్రతా సమావేశం నిర్వహించారు. భక్తుల భద్రత, దేవాలయ భద్రతను మరింత బలోపేతం చేయడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యం. సమీక్షలో భాగంగా, అన్ని శాఖలు కలిసి ప్రస్తుతం అమల్లో ఉన్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అహెూబిలం పవిత్రక్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తులకు పూర్తి భద్రత కల్పించేందుకు పలు చర్యలను చర్చించారు.

**తీసుకున్న ముఖ్య నిర్ణయాల**

సీసీటీవీ పర్యవేక్షణ: అహెూబిలం పరిసరాలు, దేవాలయ ప్రవేశ/నిష్క్రమణ ద్వారాలన్నీ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానమైన సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడతాయి.

24/7 నిఘా:అహెూబిలం ప్రాంతంలో అనుమానాస్పద కదలికలను గమనించేందుకు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు పోలీసు సిబ్బందిని విధుల్లో పెట్టాలని నిర్ణయించారు.



క్లాక్ రూమ్ ఏర్పాటు: దేవాలయ దర్శనం ముందు భక్తులు తమ లగేజ్, మొబైల్ ఫోన్లు ఉంచుకునేందుకు ప్రత్యేక క్లాక్ రూమ్ ఏర్పాటు చేయబడుతుంది.

అత్యవసర పరిస్థితుల సిద్ధత:అత్యవసర ఎవాక్యుయేషన్ ప్లాన్‌లను సమీక్షించారు. దేవాలయం లోపలి ముఖ్య ప్రదేశాల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫస్ట్-ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**స్ట్రాంగ్ రూమ్, దేవాలయ ఆస్తుల భద్రత:**

దేవాలయ స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న విలువైన ఆభరణాలు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆభరణాలు అత్యాధునిక అలారం వ్యవస్థతో రక్షించబడతాయి. స్ట్రాంగ్ రూమ్‌ను తెరవడానికి ఏదైనా ప్రయత్నం జరిగిన వెంటనే సైరన్ మోగి, దేవాలయ మేనేజర్, పీఠాధిపతికి వెంటనే అలర్ట్



సందేశాలు పంపబడే విధంగా వ్యవస్థ అమలు చేయబడుతుంది.

**అత్యవసర సంప్రదింపు నెంబర్లు:**

అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ, జంతు రక్షణ బృందం, దేవాలయ నిర్వహణ ఫోన్ నంబర్లను భక్తులకు కనిపించే ప్రధాన ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తారు. ఈ సమావేశంలో దేవాలయం మేనేజర్ సుందర రాజన్, ఆళ్ళగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మర్తుజావలి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. అహెూబిలం దేవాలయ భద్రతను మరింత బలోపేతం చేస్తూ, భక్తుల రక్షణ, దేవాలయ ఆస్తుల సంరక్షణ కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాద బాధితులకు అనంత పరామర్శ



**అనంతపురం క్రైమ్, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురంలోని సర్వజనాస్పత్రి ముందు ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫ్లై ఓవర్‌పై గురువారం రాత్రి టీడీపీ నాయకుల కారు ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తులను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అందులో భాగంగా శు క్రవారంప్రభుత్వ సర్వజన్పాత్రిలో చికిత్స పొందుతున్న పాతూరుకు చెందిన బాషా, ఆజాద్ నగర్‌కు చెందిన ఇబ్రహీం నువైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి బాధితులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, డ్యూటీ డాక్టర్లతో ఆరా తీశారు.బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం గాయపడిన వ్యక్తుల కుటుంబ సభ్యుల్లో అనంత మనోధైర్యాన్ని నింపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాద ఘటనపై సీఐ వెంకటేష్ నాయక్‌తో ఫోన్‌లో అనంత మాట్లాడారు. అనంతరం ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అనంత కోరారు.

# బూటకపు ఎన్ కౌంటర్ల పై న్యాయ విచారణ చేపట్టాలి

### వామపక్ష పార్టీ నాయకుల డిమాండ్





**అనంతపురం ప్రతినిధి,నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం మారేడుమిల్లి మరిన్ని ప్రాంతాలలో ఇటీవల మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా,రాష్ట్ర మావోయిస్టుల నాయకును బూటకపు ఎన్ కౌంటర్ లను అనంతపురం జిల్లా వామపక్ష నాయకులు తీవ్రంగా ఖండించారు.బూటకపు ఎన్ కౌంటర్లకు నిరసనగా శనివారం సాయంత్రం అనంతపురం నగరంలో క్లాక్ టవర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య,శ్రీశైలం రాజేష్ గౌడ్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు సి. నాగరాజ, ఎస్ యు సి ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు పాల రంగయ్య, వేమన లు తెలిపారు. శనివారం సాయంత్రం నిర్వహించనున్న నిరసన కార్యక్రమం పై శుక్రవారం సిపిఐ కార్యాలయంలో వామపక్ష నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టులు గిరిజన, దళితుల హక్కుల కోసం వారు ఎంచుకున్న పోరాడే పంథా అనేది అందిరికి తెలిసిందే అయితే ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టు నేతలు ప్రకటించినప్పటికీ కేంద్రం ఎన్ కౌంటర్లు కొనసాగించటం అన్యాయమని వామపక్ష పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. మావోయిస్టులను ఎన్ కౌంటర్ చేయడంపై సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా హింసాత్మక విధానాలకు స్వస్థి పలకాలని వామపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# జెడ్పీ ఉద్యోగులకు పదోన్నతులు




**అనంతపురం జెడ్పీ, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న తొమ్మిది మంది సీనియర్ అసిస్టెంట్ లకు పరిపాలనాధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , జడ్పీ కార్యాలయంలోని వారి చాంబర్ నందు స్థల నియామక ఉత్తర్వులను (సి.రవి-యం.పి.పి బ్రహ్మసముద్రం, యల్.శ్రీనివాసులు-జడ్.పి.పి అనంతపురము, డి.పూర్ణ కళాధర్-యం.పి.పి వజ్రకరూరు, కె.టి.శ్రీధర్ శర్మ-యం.పి.పి కనగానపల్లి, కె.భీమలింగ స్వామి-యం.పి.పి రొద్దం, టి.అశోక్ కుమార్ రెడ్డి-యం.పి.పి నల్లచెరువు, యం.ఏకాంబరేస్వరయ్య-యం.పి.పి గోరంట్ల, యస్.అబ్దుల్ రహీమ్-యం.పి.పి గుడిబండ మరియు పి.సురేష్ రెడ్డి-యం.పి.పి తాడిమర్రి) అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు వ్యవస్థకు, శాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా భాద్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివ శంకర్ , ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.వెంకట సుబ్బయ్య, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది, పదోన్నతి పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ వ్యర్థాలను తప్పనిసరిగా నగరపాలక వాహనాలకే అప్పగించండి

### కమిషనర్ విశ్వనాథ్

### అగస్టు 1 నుండి అమల్లో ఉన్న కొత్త విధానానికి ప్రజల నుండి విశేష స్పందన

### ఇప్పటివరకు 250కి పైగా ట్రాక్టర్ల వ్యర్థాల రీసైక్లింగ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**


కర్నూలు నగరంలో నిర్మాణ, గృహ, భవన మరమ్మత్తుల వల్ల ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తప్పనిసరిగా నగరపాలక సంస్థ వాహనాలకే అప్పగించాలని కమిషనర్ పి. విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఎక్కడ పడితే అక్కడ నిర్మాణ వ్యర్థాలను పారబోసి నగరాన్ని అపరిశుభ్రంగా మార్చే పనులు ఎవరూ చేయవద్దని హెచ్చరించారు.అగస్టు 1 నుంచి నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నామని, నగరంలో కాలుష్య నియంత్రణ మరియు పర్యావరణ పరిరక్షణ చర్యలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు 250కిపైగా ట్రాక్టర్ల ద్వారా నిర్మాణ వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్‌కు పంపించినట్టు వివరించారు. ప్రతిరోజూ ఉదయం 6 నుండి 9 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండు ట్రాక్టర్లతో సేకరణ చేస్తుండగా, ఒక్కో ట్రాక్టర్‌కు కేవలం రూ.500 రవాణా చార్జీ మాత్రమే వసూలు చేస్తున్నట్టు తెలిపారు.

నిర్మాణ వ్యర్థాలను అప్పగించేందుకు 7422992299 నెంబర్‌కు కాల్ చేయాలని కమిషనర్ కోరారు. సేకరించిన వ్యర్థాలను జోహరపురం డంప్‌యార్డ్‌లోని సి %డ% డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌కు తరలించి రీసైక్లింగ్ చేస్తున్నట్టు తెలిపారు.

# గౌరవరంలో సోలార్ ప్యానెల్స్ ప్రారంభం ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, కేడీసీసీ చైర్మన్ రఘురామ్ చేతులమీదుగా







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద గృహాలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్‌ను మంగళవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ చేసి ప్యానెల్స్‌ను కార్యక్షమంగా మార్చారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆర్థిక సహకారంతో, ట్రూజోన్ సోలార్ / సన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ద్వారా కరణం శ్రీనివాసరావు, కట్ట గోపీ గృహాలపై ఈ సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేశారు. %KBC% ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ కట్టా బుచ్చిబాబు ఆధ్వర్యంలో పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో పోచంపల్లి సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, గౌరవరం సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహా రావు, సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, సాధినేడి శేషగిరి, బండిపాలెం సొసైటీ చైర్మన్ బొల్లినీడి అప్పారావు, మల్కాపురం సొసైటీ చైర్మన్ ఘనపనేని పిచ్చయ్యతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# లింగాలపాడు గ్రామంలో ప్రజా దర్బార్

## సమస్యల పరిష్కారానికి అధికారులకు విప్ సౌమ్య తక్షణ ఆదేశాలు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం జనహోరామంతో సాగింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామానికి చేరుకోగానే ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యలను వివరించారు. ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను ఆమె నేరుగా తెలుసుకుని ప్రతి అంశంపై అధికారులను ప్రశ్నించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం జరగకుండా, గ్రామస్తుల సమస్యలను వెంటనే పరిష్క రించేలా సంబంధిత విభాగాధి పతులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ వంటి మౌలిక వసతుల మెరుగుదలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె చెప్పారు. హౌసింగ్ 2.0 పథకం కింద లబ్ధిదారైన మార్కపూడి శాంతమ్మకు మంజూరు పత్రాన్ని ప్రభుత్వ విప్ స్వయంగా అందజేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. తమ సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం లభిస్తోందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## - పెనుగంచిప్రోలులో ఎమ్మెల్యే తాతయ్య ప్రజా దర్బార్







**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు, నవంబర్ 21(రిపబ్లిక్ న్యూస్)** ప్రజల సమస్యలను తెలుసుకొని వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమా ల్లో భాగంగా పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. దర్బార్ లో మండలానికి చెందిన ప్రజలు మొత్తం 112 అర్జీలు సమర్పించారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా రావడంతో, ఎమ్మెల్యే తాతయ్య వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు చేపట్టారు. ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసి, ఎక్కువ శాతం విషయాలు అక్కడికక్కడే పరిష్కార దిశగా కదలికలోకి వచ్చాయి. ప్రజా సమస్యలను సాంకేతికంగా, ఆర్థికపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేం దుకు కట్టుబడి పనిచేస్తానని ఎమ్మెల్యే తాతయ్య ప్రజలకు హామీ ఇచ్చారు. తర్వాత, పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జెడ్పీ హెచ్.ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రేగండ్ల పావని మాక్ అసెంబ్లీకి ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసింది. ఎమ్మెల్యే తాతయ్య ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కె.వి.ఆర్ జెడ్పీ హెచ్.ఎస్ పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో కార్తీక గౌరీ పాడ్యమి సందర్భంగా ప్రత్యేక చండీ హోమం, అభిషేకం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి నది ఒడ్డున వున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి (మఠం శివాలయం) లో కార్తీక మాసం గౌరీ పాడ్యమి సందర్భంగా ఘనమైన పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రత్యేక చండీ హోమం మరియు స్వామి వారికి అభిషేకం కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను పాల్గొని, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా చేశారు. స్థానికులు పెద్ద ఎత్తున హాజరై పూజలో భక్తిపూర్వకంగా పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలును(సీసీఐ) ప్రారంభించిన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ముందుగా గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ శాలువా కప్పి పుష్పగుచ్ఛములు ఇచ్చి ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు రేటు ఏ విధంగా ఉన్నదో ఆ రేటు ప్రకారంగానే మన గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని క్వింటా కు 8110 రూపాయలు ధర వున్నదని ఈ అవకాశాన్ని గుంతకల్లు నియోజకవర్గం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తేమ శాతం తక్కువ ఉండాలని వారం రోజులలో పత్తి కొనుగోలు చేస్తామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనంతపురం అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ రాఘవేంద్ర కుమార్, అనంతపురం జెఎడి ఉమామహేశ్వరిమ్మ, అగ్రికల్చర్ ఏడిఏ వెంకట్రాముడు ఆర్డీవో శ్రీనివాసులు తహసీల్దారి , పుణ్యవతి ఆర్ ఐ హనుమంత్ ప్రసాద్ అగ్రికల్చర్ ఏవో ముస్తక్ అమ్మద్, పెద్దవడుగూరు ఏవో ముని కృష్ణ, పామిడి ఏవో విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ సీనా రమేష్ రాజా శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య రైతు సంఘ అధ్యక్షులు అలాగే గుత్తి పట్టణం మరియు గుత్తి మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది...

# ఎన్టీఆర్ జిల్లాలో ఆర్‌టీఐహెచ్ స్పోక్ పై నిరంతర పర్యవేక్షణ

## - యువ పారిశ్రామికవేత్తల కోసం కొత్త అవకాశాలు



**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్)** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)కి చెందిన ఎనికేపాడు స్పోక్ కార్యాలయం పై జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. హబ్ స్ఫూర్తికి అనుగుణంగా, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కొత్త ఆవిష్కరణల కార్యాచరణలు చేపట్టబడుతున్నాయి. శుక్రవారం కలెక్టర్ డా.లక్ష్మీశ మరియు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ ఫిఫ్త్ ఏఐ టెక్నాలజీస్ స్టార్టప్ కోసం కొత్త కోవర్కింగ్ స్పేస్ ప్రారంభించారు. ఆర్‌టీఐహెచ్, ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల మధ్య %వీశీఖ% కుదిరినట్లు ప్రకటించారు. స్పోక్ బృందం ఇప్పటివరకు సాధించిన ప్రగతి, భవిష్యత్తు కార్యాచరణలను వివరించే ప్రెజెంటేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ఎనిమిది ప్రధాన విద్యా సంస్థలతో %వీశీఖ%లు కుదిరి, తొమ్మిది అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. 264 దరఖాస్తులు అందుకున్న స్టార్టప్‌లలో 100 పైగా స్టార్టప్‌లను వివిధ కార్యక్రమాల ద్వారా అనుసంధానించారు. క్రమానుసారంగా ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు మరియు కళాశాలల విద్యార్థులతో సమన్వయం సాధిస్తూ యువతలో మార్కెట్ అనుగుణమైన ఆంత్రప్రెన్యూర్ షిప్ దృక్పథం పెంపొందించడా నికి ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. కలెక్టర్ డా.లక్ష్మీశ మాట్లాడుతూ: "ఓ మంచి ఆలోచనను ఆచరణ లో పెట్టి, పరిశ్రమ ఏర్పాటుకు దోహదపడేలా ఆర్‌టీఐహెచ్ పని చేస్తోంది. మొదటి దశ పెట్టుబడులకు ఇబ్బంది లేకుండా కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవడం, యువతలో ఆంత్రప్రెన్యూర్‌షిప్ దృక్పథం పెంపొందించడం ముఖ్య లక్ష్యం." సదరు కార్యక్రమంలో %జబూ% జి.కృష్ణన్, ఇంక్యుబేషన్ హెడ్ డి.రవితేజ, ఫైనాన్స్ హెడ్ హిమబిందు మరియు స్పోక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుత్తి నవంబర్ 21( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణం అనంతపురం రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి శుక్రవారం ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఫిర్యాదుల పరిష్కార దిశగా ప్రవేశపెట్టడం సమ సమాజ పరిపాలనకు నిదర్శనం అన్నారు. ప్రధాన అనంతరం ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన గ్రీవెన్స్ మరియు ప్రజాదర్బార్ లో వచ్చినటువంటి ప్రజల ఫిర్యాదులను పరిష్కరించుటకై సంబంధింత అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావు, తహసిల్దార్ పుణ్యవతి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, సంబంధిత అధికారులు టిడిపి నాయకులు జక్కలచెరువు ఎంపీటీసీ నారాయణస్వామి, వ్యవసాయ మార్కెట్ యార్డ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శ్రీనివాసులు, రాజా రమేష్ బద్రి వలి, పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య ధర్మాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి బాచుపల్లి మాజీ సర్పంచ్ వెంకటరాముడు తొండపాడు డీలర్ మద్దిలేటి రామచంద్ర కె.బి రామకృష్ణ చెర్లోపల్లి చిరంజీవి నాగరాజు మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరటి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం -అరటి తోటలను పరిశీలించిన సిపిఎం బృందం



**అనంతపురం ప్రతినిధి,నవంబర్21,( రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో 15 లక్షల హెక్టార్లలో సాగుచేస్తున్న అరటి రైతులు గిట్టుబాటు ధర లేక కోట్ల రూపాయల పెట్టుబడి నష్టపోతున్నారని సిపిఎం తెలిపింది. కిలో 15 రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలోని అరటి తోటలను సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, పండ్ల తోటల రైతు సంఘం జిల్లా నాయకులు వి. శివారెడ్డి, శ్రీనివాసులు, నాగేంద్ర తో కలిసి పరిశీలించారు. కిలో మూడు రూపాయలకు కొనేవారు లేక తోటల్లో వదిలేసిన అరటి రైతులతో మాట్లాడారు. నాలుగున్నర ఎకరాల్లో అరటి సాగు చేయడానికి ఐదున్నర లక్షలు పెట్టుబడి పెడితే కేవలం 45 వేలు మాత్రమే చేతికి వచ్చిందని రైతు హనుమంతు తెలిపారు. చిన్న ఆంజనేయులు మూడు ఎకరాల్లో పంట సాగు చేస్తే కూలీల ఖర్చు రాలేదన్నారు. వ్యాపారులు రాకపోవడంతో నారాయణస్వామి మూడు ఎకరాల అరటి అలాగే వొదలేసాడని తెలిపారు.

**జిల్లావ్యాప్తంగా రూ.700 కోట్లు పైగా రైతులు పెట్టుబడులు**

అరటి తోటలను పరిశీలించిన సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ సంవత్సరం క్రితం ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన హార్టికల్చర్ ఎన్స్పో ఎందుకు అరటి రైతులను ఆదుకోలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. రాయలసీమ ఉద్యాన హబ్ అని ప్రభుత్వాలు మాటలు చెప్పడమే తప్ప కష్టాల్లో ఉన్న రైతులవైపు కన్నెత్తి చూడడంలేదు. గత సంవత్సరం నవంబరు నెలలో కిలో అరటి 22 రూపాయలు వుంటే, ప్రస్తుతం రెండు నుండి మూడు రూపాయలకు కొనే వారు లేరు. జిల్లావ్యాప్తంగా 15 వేల హెక్టార్లలో అరటి పంటను పెట్టారని దాదాపు రూ.700 కోట్ల రూపాయలకు పైగా రైతులు పెట్టుబడి పెడితే అందులో పావు భాగం కూడా తిరిగి రాకపోతే రైతులు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర లేక చేతికొచ్చిన పంటను గొర్రెలు పశువుల మేతకు వొదలేయడం, రోడ్లపై పారబోస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద అరటి పంటను టన్నుకు 15 వేల రూపాయలు కొనాలని ఆందోళన చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ కిలో ఆరు రూపాయలకు తగ్గకుండా కొనాలని వ్యాపారులను ఆదేశించారు. అయితే కొనేవారు మాత్రం లేరన్నారు. ప్రభుత్వమే కిలో 15 రూపాయలతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మన జిల్లా అరటి గల్ఫ్ దేశాలకు ఎగుమతయ్యే స్థితి నుండి రోడ్లపై వేసే స్థితికి దిగజారింది. మోడీ ప్రభుత్వం ట్రంపు ఆదేశాలకు లొంగి ఎగుమతులను నిలిపివేయడంతో పొగాకు, పత్తి, అరటి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.

**పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు**

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు రైతుల పంటను అరటి పంటను కొనేందుకు చొరవ చూపాలని చొరవ చూపేందుకు ఒత్తిడి తేవాలని,స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు చేయాలన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్ద ఎత్తున సహకరిస్తూ రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నామని చెబుతూ భ్రమల్లో పెట్టి రైతుల నోట్లు దుమ్ము వేస్తున్నాయి రైతులు తమ కష్టార్జితంతో అప్పులు చేసి పంటల కోసం పెట్టుబడులు పెట్టిన పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ సంవత్సర కాలంలో 45 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు రైతాంగాన్ని ఆదుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులు కనుకూలంగా చట్టాలను మార్చడం వల్లనే ఈ పరిస్థితి జాపురుస్తున్నదని ప్రభుత్వం వెంటనే జిల్లాల్లో అరటిపంటను టన్ను 15 వేల రూపాయలకు తగ్గకుండా కొనాలని అందుకు తగిన ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు చిన్నాంజినేయులు, హనుమంతు, నారాయణస్వామి, యెంగమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలు పేదలకు చేరాలంటే సమన్వయం కీలకం

### ఎంపీ బస్తిపాటి నాగరాజు

### దిశా కమిటీ సమావేశంలో అభివృద్ధి పనుల పురోగతి, నిధుల వినియోగంపై అధికారులతో సమీక్ష




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
కేంద్ర ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు సమర్థంగా అందించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కర్నూలు ఎంపీ, జిల్లా దిశా కమిటీ చైర్మన్ బస్తిపాటి నాగరాజు సూచించారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఆయన అధ్యక్షతన దిశా సమావేశం జరిగింది.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై వివిధ శాఖల అధికారులతో ఎంపీ సమగ్రంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన నిధులు, అవి ఏ శాఖలకు ఎంత మేరకు అవసరమో కమిటీ స్థాయిలో విశ్లేషించామని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని, కేంద్రం నుంచి రావలసిన నిధుల కోసం సంబంధిత శాఖలు సక్రమమైన నివేదికలు పంపితే తాను వ్యక్తిగతంగా కృషి చేసి నిధులు రప్పిస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు హామీ ఇచ్చారు.జిల్లాను అన్ని విధాల అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, స్టేట్ మరియు డిస్ట్రిక్ట్ లెవెల్ దిశా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే కఠిన చర్యలు

### ఉచిత వైద్య సేవలు నిర్ధారించాలని ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులకు కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు పూర్తిగా ఉచిత వైద్య సేవలు అందించాలని, రోగుల నుండి డబ్బు వసూలు చేసే ఏ ఆసుపత్రిపైనైనా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి స్పష్టంచేశారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం పూర్తిగా ప్రజల ప్రయోజనార్థమే రూపొందించబడిందని, మానవతా దృక్పథంతో సేవలు అందించాల్సిన బాధ్యత ఆసుపత్రులపై ఉందని ఆమె పేర్కొన్నారు.ఐవీఆర్ఎస్ ద్వారా రోగుల నుండి డబ్బు వసూలు చేస్తున్నట్లు మొత్తం 11 ఫిర్యాదులు అందాయని వెల్లడించిన కలెక్టర్, ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఆసుపత్రులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. స్టాఫ్ కూడా రోగులపై అనవసర



భారం మోపకుండా చూడాలని సూచించారు.
కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు చివరి నిమిషంలో రోగులను ప్రభుత్వాసుపత్రులకు తరలించడం వల్ల మృతి శాతం పెరుగుతోందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు నిలిపివేసి అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలని ఆదేశించారు. సిహెచ్సిలు, ఏరియా హాస్పిటళ్లలో




కూడా ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఇన్ పేషెంట్ కేసులు ఎక్కువ సంఖ్యలో నమోదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.భాస్కర్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, డిఎంహెచ్వో డా.భాస్కర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు మరియు ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలి

### కూటమి పాలకుల వైఫల్యాలపై ఏపీ మహిళా సమాఖ్య విమర్శలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
రాష్ట్రంలో మహిళల హక్కులు రోజురోజుకు హరించబడుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష%-%కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి మహిళలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సి.ఆర్. భవన్‌లో నగర కార్యదర్శి వి.భారతి అధ్యక్షతన ఏపీ మహిళా సమాఖ్య నగర కౌన్సిల్ సమావేశం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సమాఖ్య జిల్లా నాయకులు గిడ్డమ్మ, శ్రావణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో కూటమి ప్రభుత్వం మహిళలను వంటింటికే పరిమితం చేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ పాలనలో 30 వేల




మంది మహిళలు మిస్సింగ్ అయ్యారని విమర్శలు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా వారి జాడ బయటపెట్టలేకపోవడం ఆశ్చర్యకరమని వారు విమర్శించారు.అలాగే 45 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు ?1500 ఇవ్వాలన్న హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయక మహిళలను మభ్యపెడుతోందని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామంటూ గొప్పలు చెప్పుకుంటూ ఈ హామీపై మౌనం సాధించడం అర్థరహితమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించి, మరోవైపు అనేక బస్సు సర్వీసులను రద్దు చేసి మహిళలకు ఇబ్బందులు కలిగించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.అందువల్ల, ప్రచార ఆర్భాటాలకు మాత్రమే పరిమితమై మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న కూటమి ప్రభుత్వంపై ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేణుక, పావని, విజయ, కోటమ్మ, సోఫియా, ఆశా బేగం, సులోచనమ్మ, ధనలక్ష్మి, నాగేశ్వరమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముచున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

### ముద్దాయిల వద్ద నుండి 2 కేజీల గంజాయి, 3 సెల్ ఫోనులు, ఒక పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీనం

### పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి



**నంద్యాల క్రైం, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలన కొరకు శుక్రవారం పాణ్యం సిఐ వి.కిరణ్ కుమార్ రెడ్డి తనకు రాబడిన సమాచారముతో పాణ్యం ఎస్.ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, పి. ఎస్.ఐ ధనుంజయ, పాణ్యం స్టేషన్ సిబ్బంది సహాయము తో పై కనపరచిన ఏ1, ఏ2, ఏ3 లను పాణ్యం గ్రామము లోని స్టీల్ ప్లాంట్ వద్ద అరెస్టు చేస్తి, వారి వద్ద నుండి 2 కేజీల గంజాయి, 3 సెల్ ఫోనులు, ఒక పల్సర్ మోటార్ సైకల్ లను పంచాయతీ దారుల సమక్షములో స్వాదీనము చేసుకొని వారిని నంద్యాల కోర్టు లో హాజరు హాజరు పరచడమైనది.

# జిల్లాలో ప్రసూతి మరణాలకు పూర్తిగా తెరదించాలి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

### గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు జిల్లా మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)**
జిల్లాలో ప్రసూతి మరణాలు ఒక్కటైనా సంభవించకూడదని, ప్రతి గర్భిణీకి సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ 2025 నుంచి ఆగస్టు 2025 వరకు చోటుచేసుకున్న నాలుగు మాతృ మరణాల వివరాలను ఒక్కో కేసు వారీగా పరిశీలించారు. మరణానికి దారితీసిన పరిస్థితులు, చికిత్సలో లోపాలు ఉన్నాయా, ఫీల్డ్ స్టాఫ్ పర్యవేక్షణ ఎలా జరిగింది వంటి అంశాలను కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.
గర్భవతుల బీపీ, హీమోగ్లోబిన్, బరువు, పోషకాహారం ఇవన్నీ క్రమం తప్పకుండా నమోదు చేసి, అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎమ్‌లు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఎనిమిది, తొమ్మిది నెలల్లో ప్రతి వారం వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, ప్రసవానికి ముందు తర్వాత చికిత్సలో నిర్లక్ష్యం ఏ మాత్రం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. మాతృ మరణాల నివారణలో తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను సమావేశంలో సమీక్షించారు.
సమావేశంలో డీఎంహెచ్వో డా. భాస్కర్ రాజు, డీసీఎచ్ఎస్ డా. జాఫ్రుల్లా, ఐసిడిఎస్ పీడీ విజయ, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.

# సి.వి.రామన్ 55 వ వర్ధంతి కార్యక్రమం.




**గుత్తి నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ప్రెసిడెంట్ అబూబాకర్, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నోబెల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ 55వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత భౌతిక శాస్త్ర వేత్త నోబెల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ చిత్ర పటానికి అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ ఈయన తమిళనాడు లో జన్మించారు. ఈయన మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం .ఈయన 18వ ఏటనే తాను రాసిన కాంతి కి సంబంధించిన ధర్మాలపై పరిశోధన వ్యాసం లండన్ మ్యాగజైన్ లో ప్రచురితమైన ది. తాను పరిశోధించి న రామన్ ఎఫెక్ట్ కు నోబెల్ బహుమతి లభించింది. విజ్ఞాన శాస్త్ర సారాంశం. ప్రయోగ శాలల పరికరాల తో వికసించ దు.నేను నా మాతృ భూమిలో నిజమైన సైన్స్ నిర్మాణం చేయ గల ననుకున్నాను అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలి5.ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, వైస్ ప్రెసిడెంట్ షైక్షా వలి అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు,నారాయణరెడ్డి, గోవిందప్ప,నారాయణ శెట్టి, లక్ష్మీ నారాయణ రెడ్డి,దేవదాస్, శామ్యూల్,నరసింహులు ,చెన్నారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దొంగతనం కేసును

## కేవలం 48 గంటల్లో చేదించిన వెలుగోడు పోలీసులు

### సుమారు 1,95,000 రూపాయల విలువ గల సొత్తు స్వాధీనం



**నంద్యాల క్రైం, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** వెలుగోడు గ్రామం, మండలంలో నివసిస్తున్న ఫిర్యాది కుప్పల రమణయ్య వయస్సు 50 సంవత్సరాలు సిద్దయ్య, గాంధీ నగర్ ఇంటిలో 19.11.2025 వ తేదీన సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల సమయంలో ఇంటిలో ఎవరు లేని సమయం లో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి, బీరువా కూడా పగలగొట్టి, బీరువాలో ఉన్న 60,000 రూపాయలు నగదు, 24 గ్రాముల బంగారు నెక్లెస్ 1,35,000/-, 3,000 రూపాయల విలువ గల సెల్ ఫోన్ మొత్తం 1,98,000 రూపాయల విలువ గల సొత్తు ని దొంగలించుకుపోయారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చెయ్యడం జరిగింది. అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్ సూచనలతో వెలుగోడు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దొంగతనం చేసిన ముద్దాయి అయిన కుప్పాల రెడ్డయ్య వయసు 25 సం.లు తండ్రి పేరు రమణయ్యను శుక్రవారం ఉదయము 10:30 గంటల సమయమప్పుడు వెలుగోడు గ్రామము ఊరు బైట గల ఎస్.ఎన్.ఎస్.ఆర్.డిగ్రీ కాలేజీ దగ్గర గల రోడ్డు పక్కన వున్న ముద్దాయిని వెలుగోడు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ అరెస్ట్ చేసి, ముద్దాయి వద్ద నుండి దొంగలించిన సొత్తు అయిన 60000 రూపాయలు నగదు, 24 గ్రాముల బంగారు నెక్లెస్ 135000/- మొత్తం 195000 రూపాయల విలువ గల సొత్తును ముద్దాయి వద్ద నుంచి స్వాధీనం చేసుకొని ముద్దాయిని కోర్టు నందు హాజరు పరిచి రిమాండుకు తరలించడమైనది. కేసును అతి తక్కువ సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిని అరెస్ట్ చేసినందుకు ఉన్నత అదికారులు వెలుగోడు పోలీసు వారిని అభినందించడం జరిగింది.

# వాహనదారుల ఆన్లైన్ దరఖాస్తులను త్వరితగతిన ఆమోదించాలి.

**వాహన యజమానులు నిర్ణీత రుసుములను మాత్రమే చెల్లించి రవాణా శాఖ సేవలను పొందాలి.**

**అనధికార వ్యక్తులు వాహనదారులను ఇబ్బందులు గురి చేస్తే తీవ్ర పరిణామాలుంటాయి.**

**జిల్లా రవాణా శాఖ అధికారి జీ.వి.శివారెడ్డి.**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల రవాణా శాఖ కార్యాలయంలో ప్రజలు నిర్ణీత రుసుము లు మాత్రమే చెల్లించి రవాణా శాఖ సేవలను పొందాలని నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి జివి శివారెడ్డి తెలిపారు. శుక్రవారం రవాణా శాఖ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు ఆన్లైన్లో వచ్చు దరఖాస్తులను దళితగతిన మంజూరు చేయాలని వారికి సూచించారు సాధారణంగా దరఖాస్తు 24 గంటల లోపల ఆమోదించాలని కార్యాలయ సిబ్బంది నిబంధనలకు లోబడి పని చేయాలని కాలయాపన లేకుండా దరఖాస్తులను తరితగతిన ఆమోదించి వాహనదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది పని చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం రవాణా శాఖ కార్యాలయమునకు పక్కనున్న ఆటోనగర్ రోడ్డులో ఏజెంట్లుమని చెప్పుకుంటూ రవాణా శాఖ కార్యాలయమునకు వచ్చే దరఖాస్తుదాలను ఇబ్బంది పెడుతున్న 11 మంది వ్యక్తులను కార్యాలయంకు పిలిపించి తీవ్ర స్థాయిలో వారికి హెచ్చరికలు జారీ చేసి ఇకపై ఎలాంటి అనధికార చర్యలు చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని వారిని హెచ్చరించారు. అలాగే దరఖాస్ సార్లు ఆన్లైన్లో నమోదు చేయడానికి సర్వే ఆన్లైన్ సెంటర్ నిర్వాహకులు ఇవ్వాలని రవాణా శాఖ సిబ్బంది పేరిట అడిగే ఎలాంటి రుసుములను చెల్లించవద్దని ఆయన వాహనదారులకు విజ్ఞప్తి చేశారు ఇందుకుగాను %vahan.parivahan.gov.in% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని ఫీజు కూడా అందులోనే చెల్లించవచ్చని తెలిపారు.. రవాణా శాఖ సర్వీస్లన్నీ నగదు రహితం చేయడం జరిగిందని సంబంధిత ఫీజులు అనే డిజిటల్ రూపంలో చెల్లించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు రవాణా వాహనములో ఫిట్నెస్ సర్టిఫికెట్ రెండు వేల కొరకు నంద్యాల బైపాస్ రోడ్ లో ఉన్న ప్రైవేటు ఏటిఎస్ సెంటర్ వారికి ప్రభుత్వం అప్పగించడం జరిగిందని, ఏటిఎస్ సెంటర్ వారు వాహన యజమానులను ఇబ్బంది



పెట్టిన యెడల జిల్లా రవాణా శాఖ అధికారి వారికి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు ఈ సమావేశంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నన్నూరు హైవే పై కొండచిలువ కలకలం

ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్)



శుక్రవారం నాడు,ఓర్వకల్ మండలం నన్నూరు హైవేలో కొండచిలువ కలకలం రేపింది, శుక్రవారం రాత్రి హైవేపై ఓపెన్ మైండ్స్ విద్యాసంస్థ వద్ద రహదారిపై కొండచిలువ కనిపించడం స్థానికులను భయాందోళనలకు గురయ్యారు, వాహనదారులు కొండచిలువను చూసి వాహనాలు నిలిపివేశారు, పోలీసులు సైట్ పై పరిశీలించి, రహదారి సురక్షిత కోసం చర్యలు ప్రారంభించారు, ఓర్వకల్ పోలీసు వారు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రయాణికులను సురక్షితంగా వెళ్లేలా చేశారు

## జాతీయ డైమండ్ జంబోరీకి కర్నూలు స్కౌట్స్ బృందం



ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)

శుక్రవారం,కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ చెక్కలం మద్దులేటి ఆధ్వర్యంలో ఏడుగురు విద్యార్థులు నవంబర్ 21 నుండి 29 వరకు లక్నోలో జరిగే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వహిస్తున్న జాతీయ జంబోరిడైమండ్ జూబ్లీ ఫైనల్ సెలెబ్రేషన్స్‌కు హాజరుకానున్నారు. ఇది విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, విశ్వబంధుత్వం, సాహసస్ఫూర్తి, సామాజిక సేవ వంటి విలువలను అభివృద్ధి చేస్తుందని ప్రధానోపాధ్యాయురాలు నిర్మల వసంతకుమారి, స్టాఫ్ సభ్యులు లక్ష్మీనారాయణ, పెద్దస్వామి, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుండి స్కౌట్స్ పాల్గొనే ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి దేశ ప్రముఖులు కూడా హాజరుకానున్నారు. రైల్వే స్టేషన్‌లో సిబ్బంది వీడ్కోలు తెలిపారు.ద

# ఎస్డీఆర్ వరల్డ్ స్కూల్లో ఘనంగా వార్షిక క్రీడా ఉత్సవాలు.

నంద్యాల బ్యూరో, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):





నంద్యాల పట్టణంలోని ఎస్ డి ఆర్ ఓల్డ్ స్కూల్లో వార్షిక క్రీడా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఎస్డీఆర్ వరల్డ్ స్కూల్ చైర్మన్ ఎస్.కొండా రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ క్రీడలను టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్,మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు జి. రవి కృష్ణ , ఎస్.వి.ఆర్ కళాశాల చైర్మన్ వెంకట్రామిరెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఒకే వేదికపై ఇన్ని విభిన్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు అందుబాటులో ఉండటం అత్యంత అభినందనీయమని. విద్యార్థుల అభివృద్ధికి క్రీడలు ఎంతో ఉపయోగకరం" అని పేర్కొన్నారు.గెస్ట్ ఆఫ్ ఆనర్ ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు జి. రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల మద్దతుతో ఈ క్రీడోత్సవాలు ప్రతి సంవత్సరం విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, తల్లిదండ్రులను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులు యోగా, కరాటే, పిరమిడ్స్, సంగీతం వంటి అనేక క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అన్ని ఆటలకు, అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చిన విధానం ఎంతో ప్రశంసనీయమని అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమములో ఎస్డీఆర్ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.


# "జగన్ ఆర్థిక నేరాలపై విచారణ వేగవంతం కావాలి"

## బ్లూ మీడియా ఆత్మవిమర్శ చేసుకోవాలి: దేవినేని ఉమా

**అక్రమాస్తుల కేసులో కోర్టుకు హాజరైన విషయాన్ని బ్లూ మీడియా దాచేస్తోంది**

**43 వేల కోట్ల దోపిడీకి వైఎస్ జగన్ బాధ్యుడుఉమా**

**'సిద్ధంశౌ% సిద్ధం' అంటే ప్రజలు 11 సీట్లు ఇచ్చారుశౌ% 'రప్పాశౌ% రప్పా' అంటే ఒకటే వస్తుంది**



, (గొల్లపూడి), నవంబరు 21: (రిపబ్లిక్ న్యూస్)

వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నమోదైన ఆర్థిక నేర కేసులు, విచారణలపై ఉన్నత స్థాయిలో దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. గొల్లపూడిలోని పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. జగన్‌పై 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లు దాఖలై ఉన్నా వాటిని బ్లూ మీడియా ఎప్పుడూ ప్రచారం చేయదని విమర్శిం చారు. "అక్రమాస్తుల కేసులో కోర్టుకు హాజరయ్యాడనే ఒక్క లైన్ కూడా చెబుదామన్న స్ఫూర్తి వారిలో లేదు" అని ఉమా ఎద్దేవా చేశారు. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని 43 వేల కోట్ల దోపిడీ జరిగినట్టు తాము పదేపదే చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తులను దోచుకొని ఆర్థిక ఉగ్రవాదం చేసినవాడే జగన్ అని దుయ్యబట్టారు. "తనకు ఫోన్ లేదని చెప్పిన జగన్, యూరప్ పర్యటనకు వెళ్లినప్పుడు కోర్టుకు ఇచ్చిన నంబర్ కూడా ట్రేస్ కాలేదంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాలి" అని విమర్శించారు. డిశార్జ్ పిటిషన్లు, వాయిదాలతో ఆరు సంవత్సరాల పాటు కోర్టుకు వెళ్లకుండా గడిపింది జగన్ కాదా? అని ఉమా ప్రశ్నించారు. తమపై తండ్రి-కొడుకులు కలిసి దాదాపు 90 కేసులు పెట్టినా, 19 ఏళ్లుగా వాటిని ఎదుర్కొంటూ, ప్రజల పక్షాన పోరాడుతున్నా నని ఉమా చెప్పారు. పక్క రాష్ట్రాల్లో కూర్చొని ఆంధ్రప్రదేశ్ పై విషం చిమ్ముతున్న బ్లూ మీడియా కనీసం ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాబోయే రాజకీయ సమీకరణలపై స్పందిస్తూ "సిద్ధంశౌ% సిద్ధం అంటూ జగ్గ కొట్టుకున్న జగన్‌కు ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. ఇక 'రప్పాశౌ% రప్పా' అంటేశౌ% అది ఒక్క సీటుకే పరిమితం అవుతుంది" అని ఉమా వ్యాఖ్యానించారు.

# ముఖ్యమంత్రి గారు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపండి.

## -EX విప్ కొరముట్ల.

ఓబులవారిపల్లి నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్.

చిట్వేల్ మండలం సిద్ధారెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకర్ణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

నిర్వహించడం జరిగింది స్థానిక సర్పంచ్ సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో ఈ రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి మాజీ విప్, రైల్వే కోడూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు గత ప్రభుత్వంలో మంజూరై నడుస్తున్న మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడం ఆపండి అని కోరారు నీ నిర్ణయం వల్ల రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని పేద విద్యార్థులకు ఇది అందని ద్రాక్షాల అవుతుందని గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేవని, మీప్రభుత్వంలో అవి నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయల చుట్టూ



తిరిగిన పనులు కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అందువలన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీరందరూ సంతకాల ద్వారా ఈ ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను తెలియజేయాలని కోటి సంతకాల సేకరణ పూర్తయిన అనంతరం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ కు అందివ్వడం జరుగుతోందన్నారు,ఈ కార్యక్రమం లో చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివా రెడ్డి,మాదినేని వెంకట్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్,మెంబెర్,ప్రభాకర్ యువ



నాయకులు కోటేశ్వర్ రెడ్డి,శ్రీనివాసులువైస్ సర్పంచ్ నాగార్జున బూత్ కమిటీ సభ్యులు వెంకటాద్రి నరసింహులు,పెద్ద నరసింహులు,గంగాధర్ భాను ప్రకాష్,బుల్లిళ్ల సుబ్రమణ్యం మల్లికార్జున,వెంకటేష్ సుబ్బరాయుడు,చిన్నబయ్య శివయ్య,సింగమల నరసింహులు తిరుపతి ఎల్లయ్య %.అ% నాయుడు,శివాజీ పార్థసారథి, సురేష్ రాజారెడ్డయ్య, సిద్ధయ్య చిన్నయ్య, మరియు స్టేట్ యస్సి సెల్ ప్రధాన కార్యదర్శి లింగంలక్ష్మీకర్ మరియు వైఎస్ఆర్సిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం...

## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంతో రైతుల కుటుంబాల్లో సంతోషం.

## రైతు సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం -నంద్యాల జనసేన నాయకులు మారాసు గురుబాబు.

నంద్యాల బ్యూరో, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):

అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం నిధుల విడుదల సందర్భంగా ఒక ప్రకటన విడుదల ద్వారా నంద్యాల జనసేన నాయకులు మారాసు గురు బాబు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే సూపర్ సిక్స్ సహ అన్ని హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో హంగామా చేసి ఏడాదికి 13,500 ఇస్తామని చెప్పి 7,500 మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే ఒక్కొక్క రైతుకు ఏడాదికి 20 వేలు ఇస్తున్నామన్నారు. మొదటి విడతగా ఈ ఏడాది ఆగస్టులో రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 7,000 జమ చేయగా, ఇప్పుడు రెండో విడతలో బుధవారం మరో 7,000 జమ చేయటం జరిగిందన్నారు అర్హులైన



46,85,838 రైతుల బ్యాంకు ఖాతాల్లో మొదటి విడతలో ఆగస్టులో 3,174 కోట్లు జమ చేయగా, రెండో విడతలో మరో 3,135 కోట్లు ఇప్పుడు జమ చేయడం జరిగింది, రెండు విడతల్లో కలిపి ఇప్పటివరకూ మొత్తం 6,309.44 కోట్లు రూపాయలు పెట్టుబడి సాయంగా రైతులకు అందించడం జరిగింది. ఇది దేశంలోనే రికార్డు అని, మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయి సహాయం రైతులకు అందించిన ప్రభుత్వం లేదన్నారు.

జనసేన నాయకులు మారాసు గురుబాబు అర్హత ఉన్న ఏ ఒక్క రైతు నష్టపోకూడదు అనే ఉద్దేశంతో ఈ కేవైసీ, ఎన్పీసీఐ యాక్టివేషన్ లేని రైతుల సమస్యలు కూడా పరిష్కరించి, వారిని తిరిగి లబ్ధిదారుల జాబితాలో చేర్చామని, అలాగే చనిపోయిన రైతుల వారసులకు మ్యుటేషన్ చేసి పథకం వర్తింపచేస్తున్నామని, ఇది రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అదే విధంగా ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాలను నమ్మకుండా రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కూటమి ప్రభుత్వానికి మద్దతిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ లకు నంద్యాల జనసేన నాయకులు మారాసు గురు బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పాడి పరిశ్రమ, అనుబంధ రంగాలకు బ్యాంకర్లు రుణాలు విరివిగా మంజూరు చేయాలి

## కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలి :జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 21)

రైతుల ఆదాయం పెంచే దిశగా పాడి పరిశ్రమ, అనుబంధ రంగాలు (అనిమల్ హస్బండ్రీ, ఫిషరీస్, పౌల్ట్రీ) కు బ్యాంకులు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయాలని, అలాగే కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లో జరిగిన రెండవ త్రైమాసిక డిసిసి%-%డి ఎల్ ఆర్ సి సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంలో లైవ్‌స్టాక్ రుణాలు కీలకమని పేర్కొన్నారు. "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో బ్యాంకులు చురుకుగా పాల్గొని రైతుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని సూచించారు.

ఎం ఎస్ ఎం ఈ రంగాభివృద్ధి, విద్యాభివృద్ధి కోసం విద్యా రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సి సి ఆర్ కార్డులు ఉన్న ప్రతి రైతుకూ రుణం నిర్బంధంగా ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు.

రుణ ప్రణాళిక పురోగతి లీడ్ బ్యాంక్ నివేదిక

లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్రరావు వివరించిన ప్రకారం


2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కర్నూలు జిల్లాకు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం: రూ. 17,402.86 కోట్లు

30.09.2025 నాటికి సాధన: రూ. 12,685.90 కోట్లు (72.90%)

వ్యవసాయ రంగ పురోగతి:

పంట రుణాలు (ఖరీఫ్): లక్ష్యం రూ. 3,635.62 కోట్లు సాధన రూ. 4,213.03 కోట్లు (115.88%)

వ్యవసాయ కాల రుణాలు లక్ష్యం రూ. 2,202.54 కోట్లు సాధన రూ. 1,586.10 కోట్లు



మొత్తం వ్యవసాయ రంగ లక్ష్యం రూ. 8,964.22 కోట్లు సాధన రూ. 6,396.70 కోట్లు (71.36%)

ప్రాధాన్యత రంగం (%భూూ%) రుణాలు

లక్ష్యం రూ. 13,601.72 కోట్లు

సాధన: రూ. 8,923.38 కోట్లు (65.60%)

నాన్ పి ఎస్ ఎ రుణాలు

లక్ష్యం: రూ. 3,801.14 కోట్లు

సాధన: రూ. 3,762.52 కోట్లు (98.98%)

అన్ని బ్యాంకులు సమన్వయంతో పని చేసి మిగిలిన లక్ష్యాలను శాతం 100కు చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు.

నాబార్డ్ %ఽ% ఆర్.బి.ఐ సూచనలు

నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి: రైతుల ఆత్మహత్యలను తగ్గించే ప్రత్యేక కార్యక్రమాలు త్వరలో అమలు.

ఆర్.బి.ఐ లీడ్ ఆఫీసర్ నవీన్ కుమార్: "మీ డబ్బు %-% మీ హక్కు" కార్యక్రమం వివరాలు, క్లెయిమ్ చేయని బ్యాంక్ ఖాతాలపై అవగాహన.

ఈ సమావేశంలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, ఏపీజీబీ రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్, కేడీసీసీ సీఈఓ రామాంజనేయులు, సిబి ఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ పుష్ప కుమార్, వివిధ బ్యాంకులు, ప్రభుత్వం విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు పోలీస్ వాళ్ళు పోయిన ఎద్దులను తిరిగి యజమానికి అప్పగింత

ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్)

ఓర్వకల్లు మండలము, ఉప్పలపాడు గ్రామము లో తేదీ 07.11.2025 నాడు రాత్రి సమయములో ఉప్పలపాడు గ్రామానికి చెందిన కుమ్మరి మధుసూధన కు చెందిన సుమారు %=౦%.3,00,000/- (అక్షరాల మూడు లక్షలు) రూపాయలు విలువ గల ఎద్దుల దొంగతనం జరిగిందని ఫిర్యాదు చేయగా, సదరు ఫిర్యాదు మేరకు ఓర్వకల్లు పోలీసు స్టేషన్ లో %Cr.No.254/2025 u/s 303(2)



బీయెన్% మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడమైనది. విచరణ లో ఉప్పలపాడు గ్రామము, ఓర్వకల్లు మండలము, కర్నూలు జిల్లా కు చెందిన ప్రొద్దుటూరు టౌన్ లో నివాసముండే భూపతి మధు, 27 సం!!లు, %s/o% భూపతి శ్రీనివాసులు అను వ్యక్తి సదరు ఎద్దులను దొంగలించి, వాటిని తేదీ 21.11.2025 నాడు మైదుకూరు ఎద్దుల సంతలో అమ్మడానికి తీసుకువెళ్తుండగా, పోలీసులు చాక చక్యముగా అతడిని పట్టుకుని అరెస్టు చేయడమైనది. దొంగతనం కు గురి అయిన ఎద్దులను తిరిగి వాటి యజమాని కి అప్పగించడమైనది. ఎద్దుల యజమాని కుమ్మరి మధుసూన్ కుటుంబీకులు ఆనందంతో ఓర్వకల్ పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నందమూరినగర్ జడ్పీ హైస్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**విద్యార్థులకు సరైన వసతులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్**

**జడ్పీహెచ్ఎస్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రం**

**గత మూడు రోజుల నుంచి విద్యార్థులకు గుడ్లు ఇవ్వలేదు**

**మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**హెడ్మాస్టర్ కు, ఎంఈఓ కు సోకాస్ నోటీస్ జారీ**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్)** :నంద్యాల పట్టణంలోని నందమూరినగర్ లో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల పరిసర ప్రాంతాలను కలియతిరిగి అక్కడి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంతో ప్రధానోపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు, విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్లు ఉన్నప్పటికీ విద్యార్థుల మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని దీంతో విద్యార్థులు బహిర్భూమికి బయటికి వెళ న్నామని విద్యార్థులు తెలిపారు.విద్యార్థులకు గత మూడు రోజుల నుంచి గుడ్లు ఇవ్వలేదు. జిల్లా పరిషత్ హైస్కూల్ తరగతి గదులు, హైస్కూల్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్వయంగా కలియతిరిగి అక్కడి సమస్యలు గుర్తించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు చాలా అపరిశుభ్రంగా ఉండడంతో ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ వెంటనే హెడ్మాస్టర్ కు, ఎంఈఓ కు సో కాజ్ నోటీస్ జారీ చేయాలని డీఈఓకు సూచించారు.

# అవయవ దానం గొప్పది

**అవయవదానం చేయడానికి దాతలు ముందుకు రావాలి.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** అవయవ దానం ప్రాణాలకు ప్రాణం ఇచ్చే మహోన్నత సేవ అని, అవయవ దానంకు దాతలు ముందుకు రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ స్థాండింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.శుక్రవారం న్యూఢిల్లీలో పార్లమెంటు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మానవ అవయవాలు, కణజాల మార్పిడిపై చట్టాలు, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల నివారణ, చికిత్స విషయాలపై వైద్య నిపుణులతో కలిసి చర్చించడం జరిగిందన్నారు.భారత దేశంలో అవయవ దానానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు, బలమైన చట్టాల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రయత్నాలు చర్యలు అభినందనీయం అన్నారు.దేశ వ్యాప్తంగా అవయవ దానం %-% ప్రాణాలకు ప్రాణం ఇచ్చే మహోన్నత సేవ ఆంటూ ప్రచారం, అవగాహన చేద్దాం అని సమావేశంలో తీర్మానం చేశాం అన్నారు. అవయవ దానం కోసం దాతలు ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారికీ ప్రాణదానం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

# సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన



**నంద్యాల క్రైం, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిదిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, విజయా నికేతన్ స్కూల్ నంనందివర్గం నందు విద్యార్థులతో సబ్ ఇన్స్పెక్టర్లు మధుసూదన్, వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులతో స్కూల్ ప్రాంగణంలో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు,బల్వంతపు బాల్యవివాహాలు మొదలగు అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని, మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, అపరిచుతుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్తులు అంగీకరించవద్దు.మీ వ్యక్తిగత వివరాలు సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవద్దు.వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.ఎవరైన సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేసి గాని సైబర్ క్రైమ్ వెబ్సైట్లో లో 24 గంటల లోపల ఫిర్యాదు చేయండి. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే, ఎవరైనా మైనర్ లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ టెలివిజన్ దినోత్సవం.

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్.ఎం.డి. ఫిరోజ్.ం -నిర్వహించిన నంద్యాల టీవీ టెక్నీషియన్స్ సంఘం**

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ -టెలివిజన్ రూపకర్త బైర్డ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళి**






**నంద్యాల బ్యూరో, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** శుక్రవారం ప్రపంచ టెలివిజన్ దినోత్సవం సందర్భంగా నంద్యాల టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నయ్య,నంద్యాల పట్టణ టీవీ టెక్నీషియన్స్ సంఘం అధ్యక్షులు జయపాల్, కార్యదర్శి వెంకట శివ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్, నంద్యా జిల్లా టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అతిథులుగా పాల్గొని ముందుగా టెలివిజన్ రూపకర్త బైర్డ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రభుత్వాసుపత్రి లో ఉన్న రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎం.డి.ఫిరోజ్ రోగులను పరామర్శించి అందుతున్న చికిత్సల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.డి.ఫిరోజ్ మాట్లాడుతూ టీవీ టెక్నీషియన్స్ కు మెప్మా ఆధ్వర్యంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇప్పించడం జరుగుతున్నదని, అర్హులైన వారికి ఇండ్లు,ఇళ్ల స్థలాలు కేటాయించడానికి సహకరిస్తామన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ టెలివిజన్ సాంకేతికత నిరంతరం మార్పు చెందుతూ ఉంటుందని తదనుగుణంగా తమ పరిజ్ఞానాన్ని టీవీ టెక్నీషియన్స్ మెరుగుపరుచుకోవాలని, వినియోగదారుడికి నాణ్యమైన,నమ్మకమైన సేవలు అందించడం ద్వారా వృత్తిలో మంచి ఫలితాలు అందుతాయన్నారు. అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి సహకరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీవీ టెక్నీషియన్స్ రాష్ట్ర సంఘం కోశాధికారి రామకృష్ణ, నంద్యాల పట్టణ టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పుల్లయ్య, గౌరవ సలహాదారు గోకారి, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, సంయుక్త కార్యదర్శి ఎల్లా గౌడ్, కోశాధికారి వీరారెడ్డి, సహకోశాధికారి కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ అసెంబ్లీ కమిటీ హాల్లో పాణ్యం ఎమ్మెల్యే





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం నాడు, విజయవాడ అసెంబ్లీ కమిటీ హాల్ లో పాణ్య%శీ% ఎమ్మెల్యే,అసెంబ్లీ కమిటీ చైర్ పర్సన్ చరిత రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు,ఈ సమావేశం లో అసెంబ్లీ కమిటీ మెంబర్లు,ప్రిన్సిపల్ సెక్రటరీ లు,ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**జిల్లాలో మత్స్యసంపద పెంచి మత్స్యకారుల జీవితాలలో వెలుగులు**

**మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేకతలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్న మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.
నంద్యాల వ్యవసాయ అనుబంధ శాఖలపైన ఆధారపడిన జిల్లా మన జిల్లాలో ఎక్కువగా హార్టికల్చర్, లైవ్ స్టాకు, అగ్రికల్చర్ తర్వాత ఆక్వారంగం ద్వారా జిల్లాకు జిడిపి ఎక్కువగా వస్తుందన్నారు. జిల్లాలో 65వేల మెట్రిక్ టన్నులు చాపల ఉత్పత్తి ఉందన్నారు. ఈ ఏడాది 80 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలన్న ఆలోచనతో జిల్లా యంత్రాంగం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లాలో 330 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయని కానీ 110 ట్యాంకులలోనే చేపల పెంపకం జరుగుతోందని చేపల పెంపకం రిజర్వాయర్లు చెరువుల ద్వారా పెంచితే మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి పెరిగి జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ దిశగా చెరువులలో మరింత చేపల పెంపకం చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న ఫిష్ నర్సరీస్ ని అభివృద్ధి చేయడం జరిగిందని వచ్చే సంవత్సరానికి మరింత అభివృద్ధి చేసి జిల్లాకు కావలసిన చేపపిల్ల ఉత్పత్తిని మన జిల్లాలోనే జరిగి మత్స్యకారులందరికీ అందించడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు సొసైటీలో సభ్యత్వం కావాలంటే ఐదు స్కిల్స్ ఉండాలని ఈ ఐదు స్కిల్స్ కు సంబంధించిన శిక్షణ కూడా ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా అందించి ఎక్కువ మందికి జీవనోపాధి కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. ఈ విధంగా జిల్లా యంత్రాంగం తరపునుంచి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
ప్రతి కుటుంబంలో కనీసం ఒకరైన విద్యావంతులు ఉండాలని ప్రతి కుటుంబం ఉన్నత జీవన ప్రమాణాలతో గడపాలనుకుంటే మన కులవృత్తినే మన సంప్రదాయ వృత్తి అనుకొని ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. మన కులవృత్తులను పాటిస్తూనే మన పిల్లలను చదువు వైపు ప్రేరేపించాలన్నారు. ప్రతి కుటుంబంలో ఒకరైనా చదువుకున్న వ్యక్తి ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆ కుటుంబం యొక్క రూపురేఖలు మారుతాయన్నారు. మత్స్యకారుల కోరిక మేరకు జిల్లాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోస్టల్ వారికి ఇచ్చిన బెనిఫిట్స్ అన్ని కూడా మన జిల్లాలో ఇచ్చేందుకు ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 50 సంవత్సరాలు పూర్తయిన మత్స్యకారులకు పెన్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వ నియమ నిబంధనలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. చేపల్లో ఉన్నటువంటి ఆరోగ్యకరమైన ప్రోటీన్లు ఎక్కడ దొరకవన్నారు. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే, ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ చేపలు తినాలన్నారు.

# రిపబ్లిక్ న్యూస్ కథనానికి స్పందన

## స్పందించిన పి.ఎ.సి.యస్ చైర్మన్

**మల్లాపూర్ నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్)**

నిన్న సాయంత్రం మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలోని వడ్ల బీటు నుండి ధాన్యం సంచులను తరలిస్తున్న లారీ గుంతలో కూరుకుపోయిన విషయం తెలుసుకున్న పి.ఎ.సి.యస్ చైర్మన్ వేంపేట నర్సారెడ్డి తక్షణమే స్పందించి జెసిబిలను తెప్పించి లారీని బయటకు తీయడం జరిగింది.ధాన్యం రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుంతలు పడ్డ రోడ్డులో మొరం పోసి చదును చేయించారు. సమస్య తెలుసుకుని తక్షణమే స్పందించిన చైర్మన్ వెంపేట నర్సారెడ్డి కి, సొసైటీ నిర్వాహకుడు మోతే రమేష్ కు పలువురు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.





ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం
www.prajarepublic.com
21 Nov 2025 - Page 10

సొసైటి సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం

మల్లాపూర్ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)
రైతులు ఆరగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే అడుగడుగునా కష్టాలే, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పంటని అమ్ముకుంటే ఆ ధాన్యం రైస్ మిల్లుకు చేరేదాకా రైతులకు విపత్కర పరిస్థితి, సెంటర్ నిర్వాహకులు మాత్రం తూతూ మంత్రంగా పని చేస్తూ బిల్లులు మాత్రం వేలలో వసూలు చేస్తున్నారు. ఇదేందని ప్రశ్నించే రైతుల వడ్ల కన్నెత్తి కూడా చూడడం లేదు. రేగుంట గ్రామంలో దాన్యంతో వెళుతున్న ఒక లారీ నిన్న దిగబడితే జెసిబితో నెట్టి తీయించారు.ఈరోజు కూడా అదే ప్లేస్ లో మళ్లీ లారీ దిగబడింది. అయిన పట్టించుకునే నాదుడే లేరు.లారీ బోల్తా పడితే రైతులు నష్టపోతారు కాబట్టి ఇకనైనా అధికారులు స్పందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం లారీలు వెళ్లెలా గుంతలు పూడ్చాలని రైతులు

# ఎంపీ బస్తిపాటి నాగరాజు అధ్యక్షతన దిశా సమావేశం

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్)**




కేంద్ర ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.ఎంపీ బస్తిపాటి నాగరాజు శుక్రవారం నాడు,కేంద్ర ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కర్నూలు ఎంపీ, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్మన్ బస్తిపాటి నాగరాజు సూచించారు.కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో బస్తిపాటి నాగరాజు అధ్యక్షతన దిశా సమావేశం నిర్వహించారు.సమావేశంలో భాగంగా ఆయన జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులతో చర్చించారు.. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలన్న దాని పై కమిటీ ద్వారా చర్చించడం జరిగిందన్నారు.అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు.కేంద్రం నుంచి ఏ ఏ శాఖలకు నిధులు అవసరమో నివేదిక ను తయారు చేసి తానకు ఇస్తే నిధులు రప్పించేందుకు కృషి చేస్తానన్న ఎంపీ ఇక జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి అందరు సమిష్టిగా పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపి రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, స్టేట్ మరియు డిస్ట్రిక్ట్ లెవెల్ దిశా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సత్యసాయి సేవలు అమోఘం

**వెల్లి విరిసిన సేవా భావంతో సత్య సాయి సేవా సంస్థ ముందుకు కలెక్టర్**

**సత్యసాయి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చలి నుంచి రక్షణగా బ్లాంకెట్స్ , రగ్గుల పంపిణీ**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో ముందుకు రావాలి**




**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21( రిపబ్లిక్ న్యూస్ )**

ప్రభుత్వ విద్యార్థుల సంక్షేమ కోసం సత్యసాయి ట్రస్ట్ సేవా దృక్పథం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలో సత్యసాయి సేవా సమితి మెదక్ వారు కలెక్టర్ కార్యాలంలో పనిచేసే హౌస్ కీపింగ్ చిరు మహిళా ఉద్యోగులకు,చీరలు ,ప్రభుత్వ విద్యార్థుల సంక్షేమం కోసం చలి నుండి రక్షణగా రగ్గులు, బ్లాంకెట్స్ జిల్లా కలెక్టర్ వారికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్య సాయి శత వర్ష జయంతి వేడుకల సందర్భంగావిద్యార్థుల సంక్షేమం కోసం సత్యసాయి సేవా మెదక్ వారు సేవా భావంతో చీరలు ,దుప్పట్లు , రగ్గులు అందించారని, ఏ పాఠశాలలో అయితే అవసరం ఉన్నావో ఆ పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా స్థలాల జిల్లా అధ్యక్షులు శిరిగ ప్రభాకర్,బాధ్యులు నగేష్,సత్యనారాయణ, అగ్య,మనస్విత,ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మనులను సన్మానించిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు



**మల్లాపూర్ నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):** "కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపడుతుందని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని కెఎంఆర్ గార్డెన్ లో మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మల్లాపూర్, చిట్టాపూర్, సిరిపూర్ సొసైటీ చైర్మన్ లను కేవలం బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారని పదవి నుంచి తొలగించారని, మళ్ళీ వారు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సూచనలతో కోర్టుకు వెళ్లడంతో కోర్టులో న్యాయం జరిగిందని అన్నారు.గత పది సంవత్సరాల పాలనలో ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలు చేయలేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన సొసైటీ చైర్మన్ లు మోహనరెడ్డి, అంజి రెడ్డి, నర్సారెడ్డి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సరోజన అది రెడ్డి, మల్లాపూర్ అధ్యక్షుడు లింగ స్వామి గౌడ్, ముద్దం శరత్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,సొసైటీ చైర్మన్ లు నేరేళ్ళ మోహన్ రెడ్డి, అంజి రెడ్డి, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు"

## మల్లాపూర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు




**మల్లాపూర్ నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న ప్రభావతి మరియు అదనపు జిల్లా న్యాయమూర్తి యస్. నారాయణ గార్లు రేపు శనివారం మల్లాపూర్ లోని మోడల్ స్కూల్ లో జరిగే న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొంటున్నారని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మల్లాపూర్ మోడల్ స్కూల్ లో ఏర్పాట్లు పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ, మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జరిగే ఇట్టి సదస్సులో జిల్లా న్యాయమూర్తులతో పాటు మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరావు, మెట్ పల్లి, కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జిలు యన్. అరుణ్ కుమార్, కె. పావని, ఆర్డీవో యన్. శ్రీనివాస్, డియస్పి ఎ. రాములు, బార్ అసోసియేషన్ సభ్యులు , మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్సై రాజు తదితరులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొననున్నారని తెలిపారు . ఇట్టి సదస్సులో తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంక్షేమ చట్టం పై న్యాయమూర్తులు ప్రసంగిస్తారని తెలిపారు.

## అయ్యప్ప స్వామి మాల వేసిన జోగుపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్)**



ఆందోల్ మండలం జోగిపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ చిట్టి బాబు ( సత్యనారాయణ) ఈరోజు సదాశి పేటలో అయ్యప్ప మాల దర్శించి అందోల్ మండలంలో గల చింతకుంట గ్రామ శివారులో గల చాముండేశ్వరి టెంపుల్ ని దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఆయన మాల ధరించడంతో జోగిపేట పట్టణ ప్రజలు ఆయన మంచి మనసున్న వ్యక్తిత్వం కలిగిన స్వామి ఏ టైంలో అయినా ప్రజలకు ఇబ్బంది ఉన్నది అని తెలిస్తే వెంటనే స్పందించే నాయకత్వం కలిగిన నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న స్నేహ సంబంధాలు పెంచుకోవడంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందర్నీ పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడుతూ తనదైన శైలిలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు ముందుండి నడిపిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న వ్యక్తి చిట్టిబాబు ఈ స్వామివారి మాల ధరించడంతో మరెన్నో ఉన్నతమైన పదవులు అనుభవించి ఇంకా మరింత సేవా కార్యక్రమాలు చేయాలని స్వామి వారి ఆశీస్సులు వారిపై వారి కుటుంబం పై జోగిపేట పట్టణ ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరుకున్నారు

# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

## ట్రాఫిక్ నిబంధాలను పాటించాలి -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21( రిపబ్లిక్ న్యూస్ )**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగుతున్న సందర్భంలో రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్ పి శ్రీనివాస్ రావు లు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలలో గణనీయమైన తగ్గుదల సాధ్యమని తెలిపారు.ప్రమాదాలకు ప్రధాన కారణాలుమద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ లేదా మెసేజ్‌లు టైప్ చేస్తూ డ్రైవింగ్ చేయొద్దని పేర్కొన్నారు.అతివేగం, ఓవర్‌టేకింగ్ దుర్వినియోగం, సిగ్నల్ జంపింగ్, ఓవర్‌లోడింగ్, హెల్మెట్/సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా సూచించారు.అలసట, నిద్రమత్తు, పొగమంచు, రోడ్డుపై కనిపించే దూరం తగ్గడం వంటి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దన్నారు.డ్రైవర్లు తప్పనిసరి పాటించాల్సిన జాగ్రత్తలుమద్యం, మత్తు పదార్థాలు తీసుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపకూడదు అని వివరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదన్నారు.ద్విచక్రవాహన దారులు %×ూ×% మార్కు హెల్మెట్, కారు ప్రయాణికులు ముందూ వెనుకా సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.చలికాలంలో పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు హెడ్లైట్లు, ఫాగ్ లైట్లు ఆన్‌లో ఉంచి, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించాలన్నారు.పాదచారులు, ప్రయాణికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలురోడ్డు దాటేటప్పుడు జెబ్రా క్రాసింగ్, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, సబ్‌వేలు ఉండే చోట్లే దాటాలనీ,ఒక్కసారి రెండు వైపులా చూసి, పరుగులు పెట్టకుండా నెమ్మదిగా దాటాలన్నారు. బ్లాక్‌స్పాట్లను గుర్తించి తగిన సంకేత బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ ఏర్పాటు చేయడం, రోడ్డు భద్రతా కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్ పి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ స్కూళ్లు, కాలేజీలలో రోడ్డు భద్రతా క్లబ్‌లు, అవగాహన సభల ద్వారా విద్యార్థుల్లో చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచాలన్నారు.

ప్రతి ప్రయాణం ముందు వాహనాన్ని సరిచూసుకోవడం, నిబంధనలు పాటించడం ద్వారా తాము, తమ కుటుంబాలు సురక్షితంగా ఉండగలరని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం, పోలీసు శాఖ, రోడ్డు రవాణా శాఖ చేస్తున్న చర్యలకు ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్,పోలీస్,అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తి శ్రద్ధలతో ధ్వజ స్థంభం, మరియు బొడ్రాయి కి జలాభిషేకం ముగిసిన మొదటి వార్షికోత్సవం

**అన్నీ తానై ముందుండి నడిపించిన యాలాల గ్రామ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్**

**పాల్గొన్న మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా**

**ఉత్సవాల్లో అన్న దాన కార్యక్రమం నిర్వహించిన యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా**





**యాలాల..నవంబర్ 21.( రిపబ్లిక్ న్యూస్)...** వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రం లో గత మూడు రోజులుగా జరుగుచున్న హనుమాన్ దేవాలయ ధ్వజ స్థంభం మరియు బొడ్రాయి మొదటి వార్షికోత్సవం శుక్రవారం నాటి అభిషేకం మరియు జలాభిషేకం తో మిగిసినాయి.యాలాల మండల కేంద్రం లోని ఆంజనేయ స్వామీ దేవాలయం ధ్వజ స్థంభం మరియు బొడ్రాయి మొదటి వార్షికోత్సవ ఉత్సవాలు మూడవ రోజు ఘనంగా భక్తి శ్రద్ధలతో ముగిసినాయి. గత రెండు రోజులుగా పూజలు భజనలు సాగినాయి. మూడవరోజు ఆంజనేయ స్వామీ కి అభిషేకం ముఖ్యంగా బొడ్రాయి కి గ్రామ ప్రజలు జలాభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు. గ్రామ ప్రజలు భక్తి తో భగవంతుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ఉత్సవాల్లో యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు. అనంతరం భక్తులు మహాప్రసాదాన్ని స్వీకరించారు. ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా తో పాటు యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, యాలాల మాజీ సర్పంచులు సిద్రాల సులోచన, రవీందర్, మాజీ ఉప సర్పంచ్ గొల్ల శ్రీనివాస్, రాపోల్ రాములు, నాగారం పాండు గౌడ్, భాస్కరాచారీ, కమ్మరి శేఖర్, శ్యామ్ ప్రసాద్, గడ్డం శ్రీనివాస్, బాయిమీది అశోక్, స్టూడెంట్ బాలు, నర్సింగ్, యాదప్ప, అన్నారం రాజు,జి. వి. రెడ్డి, పండరి ప్రభాకర్, మహిపాల్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి

## జిల్లా వీ ఆర్ ఏ. ల సంఘం అధ్యక్షులు, వీ ఆర్ ఏ లు డిమాండ్

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతిపత్రంసమర్పణ**




**యాలాల.. నవంబర్ 21. (రిపబ్లిక్ న్యూస్).**

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి జిల్లా వీ ఆర్ ఏ ల సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ మరియు వివిధ మండల వీఆర్ఏ ల సంఘం అధ్యక్షులు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రం లో 20వేల 555 మంది వీఆర్ఏ లు ఉన్నారు. ర 2020 సంవత్సరంలో 80 రోజుల పాటు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం జి. ఓ. సంఖ్య 81, 85 తీసుకువచ్చి వారిలో విద్యార్హతలను బట్టి కొంత మందిని వివిధ శాఖలలో సర్దుబాటు చేయడం జరిగింది. సర్దుబాటు చేయగా మిగిలిన 3,797 మది వీఆర్ఏ లు ఇంకా రెవెన్యూ శాఖలోనే కొనసాగుతున్నారు. వీరందరు 20,555 మంది చేసే రెవెన్యూ పనులను 3,797 మంది చేస్తున్నారు. వీరి యొక్క తల్లి దండ్రులు అనారోగ్యం పాలై వారి ఉద్యోగాలు వారి సంతానం చేస్తున్నారు. ఉద్యోగం వస్తుందనే ఆశతో వీరు ఉన్న భూముల ను అమ్ముకుని తమ అన్నదమ్ములకు ఇచ్చి ఉద్యోగం రాక అప్పులపాలు అవుచున్నారు. కావున 61 సంవత్సరాలు పై బడిన వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తే కొత్తగా ఉద్యోగాలు సృష్టించవలసిన అవసరం రాదు కావున వెంటనే వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తొందరగా చొరవ తీసుకుని తమ బాధను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని మరియు మమ్మల్ని ప్రభుత్వం లోకి తీసుకుని పే స్కేల్ ఇప్పించి మాకు మా కుటుంబాలకు న్యాయం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా వీ ఆర్ ఏ ల సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు జనార్దన్, యాలాల మండల వీ ఆర్ ఏ ల సంఘం అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ మరియు తోటి వీ ఆర్ ఏ లు ఉన్నారు.

## జగిత్యాల జిల్లా కోర్టును సందర్శించిన రాయికల్ విస్డం విద్యార్థులు




**రాయికల్ పట్టణం,నవంబర్ 21, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని విజ్డం హై స్కూల్ చెందిన విద్యార్థులు ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కోర్టును సందర్శించారు గంటన్నరసేపు కోర్టులో జరిగే కేసుల విచారణ న్యాయవాదుల వాదోపవాదాలు జడ్జి తీర్పునిచ్చే విధానాన్ని విద్యార్థులు గమనించారు కోర్టు ఆవరణలోని రికార్డ్ రూమ్ సెక్షన్ రూమ్లలో కేసులకు సంబంధించిన ఫైల్స్ ను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ కార్యాలయం, జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయాలను సందర్శించి వివిధ రకాల సేవలు సమస్యల పరిష్కారాల గురించి సంబంధిత అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పుస్తకాలలో చదువు మాత్రమే కాకుండా ఇలాంటి ఎడ్యుకేషన్ టూర్ల ద్వారా విజ్ఞానం తో పాటు మంచి చెడుల మధ్య తేడాలు నేరాల మీద వాటికీ విధించే శిక్ష ల మీద అవగాహన సమాజంలో విద్యార్థులకు ప్రశ్నించే తత్వం ఉన్నత అధికారులతో ప్రవర్తించే తీరు వారితో పని తీసుకోవడంలో అవగాహన తో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి దోహదపడతాయని అన్నారు

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**తాండూర్ షీ టీమ్ ఆధ్వర్యంలో యాలాల మండలం పగిడ్యాల, ముద్దాయిపేట పాఠశాల లో అవగాహన కార్యక్రమాలు**





**యాలాల...నవంబర్ 21( రిపబ్లిక్ న్యూస్).** చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తాండూర్ షీ టీం ఆధ్వర్యంలో పగిడ్యాల, ముద్దాయిపేట ఉన్నత పాఠశాల లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాలానుసారం తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య ఆధ్వర్యంలో యాలాల మండలం పగిడ్యాల, ముద్దాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తాండూర్ షీ టీం ఇంచార్జ్ శేఖర్ మరియు ఉమన్ పీ. సీ. మంజులచట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షీ టీం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మరియు టోల్ ఫ్రీ నంబర్లు 100, 181 తో పాటు సైబర్ క్రైమ్, 1930 టీ సేఫ్ యాప్ ప్రాముఖ్యత మరియు యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, రోడ్డు భద్రతల గురించి విద్యార్థుల కు వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ ఫోన్ లో ఏ లింక్ లపై క్లిక్ చేయరాదనీ మిమ్మల్ని ఎవరైనా ఎక్కడైనా డిస్టర్బ్ చేస్తే ముందుగా మీ ఉధ్యాయులకు, తల్లిదండ్రులకు పోలీసులకు తెలపాలని అలాగే బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. డ్రగ్స్ జోలికి ఎవరూ వెళ్ళారాదనీ, మైనర్లు ఎవ్వరూ వాహనాలు నడపరాదనీ, సవివరంగా వివరించడం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతప్ప, కృష్ణయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్, మిగితా ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా కొక్కోటోర్నమెంట్ నిర్వాహకులకు అక్కడికి వచ్చే వారికి అరటి పండ్లు పాలు పంపిణీ చేస్తున్న లక్ష్మణ్

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 21( రిపబ్లిక్ న్యూస్ )**
చౌటకూర్ గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర కొక్కో క్యాంపు పది రోజులపాటు జరుగుతుంది. ఈ క్యాంపుకు వచ్చిన బాలుర కు క్యాంపు ముగిసే వరకు ఆరేటి పండ్లు పంపిణీ, మరియు పాల పంపిణీ డొనేట్ చేస్తానని హామీ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తాలూకా లక్ష్మణ్ హామీ ఇచ్చారు. క్యాంపుకు వచ్చిన కోకో టీం చౌటాకూర్ లో తాలుకా లక్ష్మణ్ కి శాలువతో సన్మానించి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు క్యాంపుకు వచ్చిన బాలురు తెలియజేశారు. కార్యక్రమంలో పి ఈ టి లు తరుణ్ రాజ్, బిందు, కాశి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 21( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం లో గల పలు గ్రామపంచాయతీలలో ఐదు లక్షల నుంచి మొదలు పెడితే 20 లక్షల దాకా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేసినప్పటికీ అప్పులు చేసి తిప్పలు పడాల్సిన పరిస్థితి కుటుంబం పెద్ద భారంగా మారిన బ్రతుకులు వెలవెలబోతున్న కనీసం జిల్లాలో మండలంలో ఉన్న అధికారులు కనీస ధైర్యం ఇవ్వకుండా ఖర్చుపెట్టినటువంటి డబ్బులను బయట అప్పులు తెచ్చి చేసిన మిత్తిలు కట్టలేక పోతున్నాము అని ఎవరికి చెప్పుకోవాలో అంచు తోచని సమస్యగా మాజీ సర్పంచుల పరిస్థితి నెలకొన్నది స్థానిక మంత్రివర్యులు మాజీ సర్పంచుల దీన పరిస్థితిని అర్థం చేసుకొని పంచాయతీ అభివృద్ధిలో చేసిన పెండింగ్ బిల్లులను విడుదల చేసి మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్లను గట్టెక్కిస్తారని కోరుకుంటున్నారు

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు రాయికల్ గ్రీన్వుడ్ విద్యార్థిని తుంగతుర్తి సంజన ఎంపిక




**రాయికల్ పట్టణం, నవంబర్ 21, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్ల మండల కేంద్రం రాయికల్లోని గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని తుంగతుర్తి సంజన ఎస్ జి ఎఫ్ 69వ పోటీలలో భాగంగా అండర్ 17 బాలికల నెట్ బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాలో స్థాయిల నుండి రాష్ట్రస్థాయి లో నల్లగొండలో జరుగుతున్న పోటీలకు ఎంపికయింది ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మరియు డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, హెడ్మాస్టర్ రాజేష్ విద్యార్థిని అభినందించారు రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా డైరెక్టర్ కాకేరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు నైపుణ్యాలను కూడా పెంచుతాయని తెలిపారు. విద్యార్థినీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు

## గుడికోట ఆలయమండపాన్ని నిర్మించాలి!

### ఆలయంలో మరో పూజారిని నియామించాలి!!



**రాయికల్ పట్టణం, నవంబర్ 21,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మండల కేంద్రమైన రాయికల్ పురాతన దేవాలయం గుడి కోట దాదాపు 700 సంవత్సరాల క్రితం నిర్మించిన చెన్నకేశవనాత ఆలయం అందులోని దేవత మూర్తులు వర్షాలు వస్తే మొత్తం మూడు గుళ్ళలో నీటితో నిండుతుంది ము%శీ%దట మండపాన్ని కూల్చివేయడంతో ముందు భాగంలో మండపాన్ని నిర్మించాలి ఆలయం రూపురేఖలు కూడా మారిపోయాయి మండపం లేక ఆలయం చూడముచ్చటగా లేదు ఆలయానికి మండపం తప్పనిసరి అవసరం దీనికొరకు తప్పనిసరిగా నిధులు ప్రభుత్వం నుండైనా లేక రాయికల్ పట్టానాన్ను%శీ%డైనా నిధులు తయారుచేసి అట్టి మండపాన్ని నిర్మించాలి వర్షాకాలంలో వర్షంతో ఎండాకాలం ఎండలో భక్తులకు అసౌకర్యము జరుగుతుంది ఆలయంలో సూర్యనారాయణ స్వామి శ్రీదేవి భూదేవి సతీసమేతంగా వెంకటేశ్వర స్వామి గుళ్ళు ఉండగా ఆ విగ్రహమూర్తులకు పూజలు జరగక ఆలయానికి ఒక పూజారి ఉన్నోడు అతను సరిపోవడం లేదు తప్పనిసరి మరో పూజారిని పట్టణ వాసులు ఆలయ దేవాలయ కమిటీ ఏర్పాటు చేయాలి దేవాలయంలో ఉన్న స్వీపర్కు ఆమెకు కనీసం 5000జీతం ఇస్తే బాగుండును కేవలం 3000రూపాయలు ఇస్తున్నారు అని అమే వాపోయారు ఆలయం అభివృద్ధి కొరకై తప్పనిసరి నిధులు అవసరం? నిధుల కొరకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ మాజీమంత్రి జీవన్ రెడ్డిలను సహాయం కోరుతూ రాయికల్ పట్టణంలో ప్రభుత్వం ఉద్యోగం చేస్తున్నవారు సాఫ్ట్వేర్ ఇంజనీయర్లు డాక్టర్లు విదేశాల్లో పనిచేసే ఎన్నారైలు ఎంతోమంది ఉన్నారు వారి సహాయ సహకారలు తీసుకోని ఆలయం అభివృద్ధి చేయాలి

## నైపుణ్యశిక్షణతో ఉన్నతావకాశాలు

### నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు




**మెట్టుపల్లి, నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్:-**ప్రాజెక్ట్ యువలో భాగంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ మరియు ఐక్యూమైండ్స్ సంయుక్తంగా నిర్వహించిన సెమినార్ లో యువతను ఉద్దేశించి ప్రసంగించిన డాక్టర్ రఘు. యువత తమ లక్ష్యాల కోసం శ్రమించాలని తల్లిదండ్రుల కలల్ని నెరవేర్చాలని నిత్యసాయి ట్రస్ట్ తరపున తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు, అనంతరం యువత చేత డ్రగ్స్, మత్తుపదార్థాలు,చెడు వ్యసనాలకు దూరంగా ఉంటామని,భాధ్యత గల పౌరులుగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.వారికి బుక్స్,స్టడీ మెటీరియల్ అందించారు.ఈ కార్యక్రమంలో %Bosch% ఇండియా కోఆర్డినేటర్ కలీమ్ ,ఐక్యూమైండ్స్ సీఈఓ యాసిన్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







## పెనగలూరు మండలం లో టిడిపిలోకి భారీగా చేరికలు.

**KUDA చైర్మన్ రూపానంద రెడ్డి.**





**ఓబులవారిపల్లి నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీ లోకి భారీగా చేరికలు జరిగాయని వారికి స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానం పలికినట్లు శుక్రవారం రూపనంద్ రెడ్డి తెలియజేశారు
పెనగాలూరు మండలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో నాయుడు వారి పల్లె మరియు మూగవారిపల్లి గ్రామాల్లో 100 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నయన్నారు చంద్రన్న సారథ్యంలో చైతన్యవంతం అవుతున్నదని గ్రామాల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నా యని గ్రామ ప్రజలు చేరికలకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగమాల రామిరెడ్డి మాజీ సర్పంచ్, మూగవారిపల్లిషేక్ మహబూబ్ మాషాషేక్ రిజ్వాన్షేక్ రెహ్మాన్ సయ్యద్ సబ్బీర్ హుస్సేన్షేక్ బికారి (యూత్ లీడర్)సయ్యద్ ఆబిద్ అలీషేక్ ఆమీర్షేక్ మస్తాన్షేక్ షబ్బీర్ (చక్రంపేట్)షేక్ మహమ్మద్ అజీమ్ నషేక్ నజీర్షేక్ నూరుల్లా షేక్ సదక్వలిషేక్ రెడ్డి బాషాషేక్ అలీ షేక్ బాజీషేక్ మహమ్మద్సానే జితేందర్ రెడ్డి వడే నారాయణరెడ్డి సిగమల సుధాకర్ రెడ్డితదితరులు వైసీపీ ను వీడి ముక్కా రూపానంద రెడ్డి పై ఉన్న నమ్మకంతో టీడీపీ లోచేరమన్నారు,పెద్దఎత్తున జరిగిన చేరికలతో టిడిపి స్థానిక బలం మరింతగా పెరిగిందని నాయకులు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని వారు తెలిపారు.ముక్కా రూపానంద రెడ్డి , ఆ ప్రాంత అభివృద్ధి పట్ల %చీణా% కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. షాది ఖానా నిర్మాణం, శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు, రోడ్ల మరమ్మత్తు పనులు వంటి అత్యవసర అంశాలను వెంటనే పరిగణలోకి తీసుకొని త్వరితగతిన చర్యలు ప్రారంభిస్తామని చెప్పారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలోని మైనారిటీ కుటుంబాలకు న్యాయం జరిగేలా, వారికి అవసరమైన సౌకర్యాలు అందేలా ప్రభుత్వం తరపున అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నేతలు, గ్రామస్తులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## సిరికొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ. బొజ్జు పటేల్.





**సిరికొండ 21 నవంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
సిరికొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ. బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఉండాలనే రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇల్లు కానీ కళ్యాణ లక్ష్మి గాని, పెళ్లయిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇల్లు చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి 3500 ఇచ్చామని అలాగే అదనంగా ఐటీడీఏ నుంచి గిరిజనులకు మరో 500 ఇచ్చామని, ఇవి పూర్తయిన తర్వాతనే మిగతావి ఇవ్వటానికి అవకాశం ఉందని ఆయన అన్నారు. తదనంతరం 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సిరికొండ మండలం తహసీల్దార్ తుకారాం మరియు ఇంద్రవెల్లి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే. ఉత్తమ్, మరియు ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్రం. సత్యవతి కోటేష్ లబ్ధిదారులు ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ వేణి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా అనిమల్ డే

**ఆకట్టుకున్న విద్యార్థుల జంతు వేషాధారణ, ప్రసంగాలు**
**అవగాహన కోసమే ఇలాంటి కార్యక్రమాలు**
**స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్**













**తాండూరు నవంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)**
కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో జంతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో జంతు సంక్షేమం మరియు పరిరక్షణపై అవగాహన పెంచడానికి అనిమల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు జంతువుల వేషధారణ, జంతు సంరక్షణపై ప్రసంగాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పెంపుడు జంతువుల సంరక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించి అందరికీ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ
విద్యార్థులకు సులభమైన రీతిలో అర్థం అయ్యేవిధంగా జంతు జీవన విధానాన్ని అవగాహన కల్పించడం కోసమే ఎనిమల్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. నేటి సమాజంలో ప్రతి మానవునికి జంతువుల మనుగడ కచ్చితంగా అవసరమని దాని యొక్క ప్రభావం ఏ విధంగా ఉంటుందని వివరించడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## కంకర పోశారు రోడ్డు వేయడం మరిచారు



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 21( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ మండలం దానం పల్లి కిచ్చనపల్లి గ్రామ అభివృద్ధికి నోచుకోని రోడ్డు 15 రోజుల నుండి కంకర పోసి అలాగే వదిలేశారు అదే కంకర మీదనుండి ప్రయాణం చేస్తున్నగ్రామస్తులు ఎంతోమంది కంకర రౌతులు ఎక్కి మస్తు పోతున్న ప్రజలు రోడ్డుపై పడి గాయాలపాలవుతున్న పట్టించుకునే నాధుడే లేడు కావున ప్రజల ఇబ్బందులను పరిష్కరించడంలో రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి వల్ల ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకుంటున్న అధికారులు వెంటనే అధికారులుఅప్రమత్తమై రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలుతీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు



# సింగంపల్లి, కూడేరు మధ్య రోడ్డు నిర్మించండి

## విద్యార్థులు అవస్థలను గుర్తించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టండి

**అనంతపురం ఆత్మకూరు, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని సింగంపల్లి గ్రామం నుండి నిత్యము కూడేరు సింగంపల్లి మధ్య ప్రయాణాలు చేస్తూ ఉంటారు. నిత్యవసరాల కోసం ప్రతిరోజు ప్రజలు ఆటోల ద్వారా కోడేరు సింగంపల్లి మధ్య ఐదు కిలోమీటర్ల రోడ్డు మార్గంలో ప్రయాణాలు చేస్తూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందులో భాగంగా ఆ రోడ్డు మార్గం చాలా అద్వాన పరిస్థితిలో ఉంది. రోడ్లు భవనాల శాఖ అధికారులు చొరవ చూపాల్సి ఉంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లె రోడ్లు రహదారులు నిర్మాణం మరమ్మత్తులు మంచిగా ఉండాలంటూ నిత్యము అనేకమంది మంత్రులు సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు చెబుతూనే ఉంటారు. ఈ రోడ్డు పై అధికారులు దృష్టి పెట్టినట్లు లేదు. ఈ రోడ్డు మార్గం దాదాపు ఒక కిలోమీటర్ రాప్తాడు నియోజకవర్గంలో ఉండగా మిగతా నాలుగు కిలోమీటర్లు కూడేరు ఉరవకొండ నియోజకవర్గంలో కలసి ఉన్నది. కావున కుడేరు మండలానికి సంబంధించి నాలుగు కిలోమీటర్లు మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా మిగతా ఒక కిలోమీటర్



రాప్తాడు నియోజకవర్గం పరిటాల సునీతమ్మ ద్వారా నిధులు మంజూరు చేయవలసి ఉంటుంది. కాబట్టి ఇరువురు కూటమి ప్రభుత్వంలోని అధికార పక్ష ఎమ్మెల్యేలే కనుక వారు ఈ రోడ్డుపై దృష్టి ఉంచితే ప్రజల అవస్థలు తీర్చిన వారవుతారని తద్వారా ప్రజల కష్టాలు తీరుతాయని గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులను కోరుకుంటున్నారు. ఇకనైనా అధికారులు ప్రజల ఇబ్బందులను గుర్తించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని విద్యార్థులు గ్రామ ప్రజలు కోరారు. గత 18 సంవత్సరాల నుండి రోడ్డు చాలా అధ్వానంగా ఉంది. గతం నుంచి ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కానీ ఫలితం లేదనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గత కొద్దిరోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం మీద వెళ్తూ కిందపడి మరణించారన్నారు. అదేవిధంగా అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లాలన్నా అంబులెన్స్ కూడా రాణి పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాలలో కొంతమంది గర్భవతులు ఆస్పత్రులకు వెళ్లాలన్నా కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల నిమిత్తం కూడేరుకు ఆటోలలో వెళ్ళాలి అంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోంది. విద్యార్థులు, ప్రజలు కలిసి రహదారి మధ్యలో మట్టితో గుంతలను పూడ్చుకుని పాఠశాలలకు ఆటోలలో ప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు. విద్యార్థుల పడుతున్న ఇక్కట్లను అధికారులు దృష్టిలో ఉంచుకొని, రోడ్డు ప్రయాణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రహించి రోడ్డు నిర్మాణాలను చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రాయికల్ గోనెకాపు సంఘం అధ్యక్షుని కుంభాల శ్రీనివాస్ రెడ్డికి పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ సన్మానం



**రాయికల్ పట్టణం,నవంబర్ 21, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ గోనె కాపు సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా కుంభాల శ్రీనివాస్ రెడ్డిని పీఆర్టీయు టీఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారుపూల దండలు వేసి సాల్వలతో సన్మానించారు జిల్లా అధ్యక్షులు ఆనందరావు మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని పదవులుపొందాలనిఅకాంక్షించారుఈ కార్యక్రమంలో పీఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి సోషల్ పోరం అధ్యక్షులు త్రిలోచనరెడ్డి మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, పొన్నం రమేష్ గాజంగి రాజేశం దాసరి రామస్వామీ లక్కడి రాజారెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి దొంతి సతీష్ బాపు రావు ఊసకోలా రాము మహేష్ సురేందర్లు పాల్గొన్నారు.

# బిడ్డతో సహా తల్లి చెక్ డ్యామ్ లో పడి మృతి



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని పంచాయతీ కేంద్రం వెంగళపల్లి గ్రామానికి చెందిన నర్సింహులు కుమార్తె ఆదిలక్ష్మి చిన్నారితో సహా చెక్ డ్యాంలో పడి మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది . కాగతి పంచాయతీ ఎదవ గాజుల వారి పలికి చెందిన గంగాధర్ తో మూడేళ్ల క్రితం వెంగళపల్లి ఆదిలక్ష్మి(25)ని ఇచ్చి వివాహం చేశారు ప్రస్తుతం ఆదిలక్ష్మి సోమల మండలం ఆవులపల్లిలో ఆరోగ్య శాఖలో పనిచేస్తుంది అదేవిధంగా గంగాధరం మదనపల్లి ఏరియా ఆసుపత్రి నందు రక్త పరీక్ష కేంద్రంలో పనిచేస్తున్నాడు ఈ క్రమంలో ఆదిలక్ష్మి గర్భం దాల్చడంతో పుట్టింటికి కాన్పుకని వచ్చింది. పది నెలల క్రితం ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అప్పటినుంచి చిన్నారి వివిధ వ్యాధులతో బాధపడుతూ ఉండేది బెంగళూరు తిరుపతి చెన్నై హైదరాబాద్ తదితర ప్రాంతాలలో చిన్నారికి చికిత్సలు నిర్వహించారు. చిన్నారికి చికిత్స నయం కాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన తల్లి ఆదిలక్ష్మి తన పది నెలల చిన్నారితో కలిసి గ్రామ సమీపంలో గల చెక్ డ్యామ్ లో దూకి శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నది చెక్ డ్యామ్ సమీపంలో ఆదిలక్ష్మి చెప్పులు గుర్తించి స్థానికులు ఆదిలక్ష్మి చిన్నారి మృతదేహాలను వెలికి తీసి పోలీసులకు సమాచారం తెలిపారు. ఈ మేరకు మృతురాలి తండ్రి నరసింహులు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి మృతదేహాలను శివ పరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కాగా మృతురాలు ఆత్మహత్య చేసుకున్న లేక ప్రమాదవశాత్తు మృతి చెందిందా అన్న విషయం పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.


# వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది

- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ
- రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం
- ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సునీతమ్మ
- విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి
- ప్రజల్ని పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దన్న సునీతమ్మ



**అనంతపురం రాప్తాడు,నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజల్లో వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది కాబట్టే.. తమ గ్రాఫ్ పడిందని ప్రచారం చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలానికి సంబంధించిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రోడ్లు, సాగునీరు, తాగునీరు, భూ సమస్యలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు, దారి సమస్యలపై అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే సునీత ప్రతి ఒక్కరితో మాట్లాడి.. వారి సమస్యకు పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించారు. పీఏబీఆర్ కాలువ నుంచి చియ్యేడు చెరువుకు నీరు ఇవ్వాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. కక్కలపల్లి, రాచానపల్లి, ఇంద్రజిత్ నగర్, సోమలదొడ్డి, సదాశివ కాలనీలో 600 కుటుంబాల వారికి ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతపురం రూరల్ ఎంఆర్ఓ కార్యాలయాన్ని గతంలో టవర్ క్లాక్ సమీపంలో ఉన్న ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు మధ్యలో విద్యుత్ లైన్ లు చాలా క్రిందికి వేలాడుతున్నాయని.. దీనివల్ల స్కూల్ బస్సులకు, వాహనాలకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విద్యారణ్య నగర్ లో సుమారు 380 కుటుంబాలు నివసించే చోట ఇళ్ల పైభాగాన విద్యుత్తు లైన్లు ఉండడంతో ఇప్పటికే 15మంది వరకు మరణించారన్నారు. అయితే రూరల్ మండలంలో విద్యుత్ శాఖ ఏఈ పని తీరుపై ఎమ్మెల్యే సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏసమస్య చెప్పిన సరిగా స్పందించడం లేదన్నారు. ఎస్.కె.యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మినిమం స్కేల్ ఉద్యోగులకు 4వేల రూపాయలు జీతం పెంచే విషయం పై విజ్ఞప్తి చేశారు. ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, బాలలపై వేధింపులు, అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు వంటి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలను, రైతులను అధికారులు తమ చుట్టూ తిప్పుకోవద్దన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎక్కువ శాతం సమస్యలు స్థానికంగానే పరిష్కారమవుతాయన్నారు. ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలున్నాయని.. వీటిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అన్నదమ్ములు, రహదారి సమస్యలు వంటి వాటి మీద గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలపై ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయని.. ఇప్పటికే సర్వే కూడా పూర్తి చేశారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల కారణంగానే కాస్త ఆలస్యమవుతోందన్నారు. ప్రతి నిత్యం తాము అధికారులకంటే ఎక్కువగా ప్రజల మధ్య ఉంటున్నామన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని..గతంలో వైసీపీ నాయకులు ఏ రోజైనా ఇలా ప్రజల మధ్యకు వచ్చారా అని నిలదీశారు. వారి గ్రాఫ్ ఇప్పటికే ప్రజలు తుడిచేశారని.. రానున్న రోజుల్లో ఆ పార్టీ మనుగడే కష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకురాలు శ్రావణిఅమ్మవారికి, అభయాంజనేయ స్వామికి, నాగభైరవ స్వామికి ఉదయమే పంచామృత అభిషేకం చేసి అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు బి కొత్తకోట చౌడేపల్లి పుంగనూరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నాడు ఈరోజు ఉభయదారుడుగా బి కొత్తకోటకు చెందిన రమేష్ ధర్మపత్ని పద్మకుమారి, తెల్ల నీళ్ల పల్లికి, చెందిన ఓబుల్ రెడ్డి ధర్మపత్ని మాలతి ఉభయ దారులుగా వ్యవహరించారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఫార్ములా కేసులో గవర్నర్ కేటీఆర్ విచారించడానికి అనుమతించడం అంటే కాంగ్రెస్ బిజెపి పార్టీల రాజకీయ కుట్ర -?

### ఝ-రాయికల్లో విలేకరుల సమావేశంలో దావ వసంత సురేష్ ఆరోపణ




**రాయికల్ పట్టణం,నవంబర్ 21, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో కేటీఆర్ పై పెట్టిన ఫార్ములా ఈ రేస్ కేసుపై స్పందించిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమూడు నాలుగు నెలలకు ఒకసారి లేదా ఎన్నికల ముందో ఇంకేదైనా ఇంపార్టెంట్ అంశాన్ని కనుమరుగు చేయడం కోసమో మీడియాలో ఫార్ములా-ఈ అంటూ హడావిడి చేయడం ప్రజల దృష్టి మళ్లించడం రేవంత్‌కు అలవాటైన స్క్రిప్ట్అని ఆమె అన్నారుప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గొంతును ఏ విధంగానైనా నొక్కాలని కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారుఫార్ములా నిర్వహణలో ఎలాంటి అవినీతి జరగలేదని మీడియాతో చాలాసార్లు కేటీఆర్ చెప్పారు డబ్బులు అత్యంత పారదర్శకంగా ఆన్లైన్లోనే బ్యాంక్ ట్రాన్స్ఫర్ చేశాక అవినీతికి తావు ఎక్కడ ఉందని ఫార్ములా రేస్ వల్ల పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ప్రోత్సహించేందుకు నిర్వహించబడతాయని ఆమె అన్నారు పెట్టుబడుల ఆకర్షణకు అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యతగా భావించి ఆటోమొబైల్ రంగం ఎలక్ట్రిక్ మహనాల తయారీలో తెలంగాణ రాష్ట్రాలను హబ్ గా మార్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మొబిలిటీ వీక్ నిర్వహించింది ఈ వారోత్సవాల్లో భాగంగానే ఫార్ములా ఈరేస్ నిర్వహించింది ఒకవేళ ఎలక్టోరల్ బాండ్స్ అంశాన్ని కనుక రేవంత్ సర్కార్ అవినీతి కింద చూపించాలనుకుంటే అందరికంటే ఎలక్టోరల్ బాండ్స్ పొందినందుకు ఆయన బిగ్ బాస్ మోడీ స్మాల్ బాస్ రాహుల్ గాంధీ ఇద్దరిని అరెస్టు చేయవలసి ఉంటుందని అన్నారుఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పరిస్థితి వల్ల రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలన్న కూడా పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని అన్నారుబిఆర్ఎస్ ప్రభుత్వంలో హైదరాబాదులోకి అనేక పట్టుబడులు వచ్చాయని మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ కు వరుసగా ఐదుసార్లు అవార్డు అందుకున్న ఘనత కేటీఆర్ చెందిందని ఈ సందర్భంగా అన్నారు ఫార్ములా ఈ రేస్ హైదరాబాదులో నిర్వహించడం వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది అని అన్నారు. కేటీఆర్ గారి పై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతుందని అనడానికి ఫార్ములా ఈ రేస్ కేసు ఒక ఉదాహరణ అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు

రేవంత్ రెడ్డికి అభివృద్ధి చేతగాక ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టి మారాల్చి ఈ ఫార్ములా కేసు విచారించడానికి గవర్నర్ ఆమోదించడం అంటే కాంగ్రెస్ బిజెపి ఇద్దరు కలిసి కెసిఆర్ గారి ప్రతిష్టను దిగజార్చాలని చూస్తున్నారని అన్నారుస్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి లేదు కాబట్టే కెసిఆర్ గారిని కేటీఆర్ గారిని బద్నాం చేయాలని బిజెపి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి కుట్ర పన్నుతున్నాయని అన్నారు నాయకుడు అంటే కక్ష సాధింపు చర్యలు కాదని ఇచ్చిన హామీలు ప్రజలకు అమలు చేయాలని అన్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా కూడా కేటీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు గా ఉంటారని ప్రజల పక్షాన పోరాడుతారని ఇలాంటి కేసులకు భయపడే లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏలేటి అనిల్ కుమార్ మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి సాయి కుమార్ రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు సాయి కుమార్ సువర్ణ నాయకులు శ్రీరాముల సత్య నారాయణ రాజేందర్ గౌడ్ ఎను గందుల లింగం గౌడ్ రాంచంద్రం వినోద్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్లపల్లి పంచాయతీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడిగా కిషోర్ సాగిరాజు






**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్** ఏ పార్టీకైనా కార్యకర్తలు రాష్ట్ర పాలయ కేరళ సంఘం చైర్మన్ నాగేశ్వరరావు నాయుడు అన్నారు. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రెండో రోజున మండలంలోని పందిళ్ళపల్లి, శెట్టిపేట, దుర్గ సముద్రం, ఏ. కొత్తకోట, పెద్దలకుంట్ల పంచాయతీలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులను, అధ్యక్షులను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం చేస్తే కుటుంబ సాధికారత సమితి సభ్యులు పార్టీకి రాబోయే కాలంలో కీలకమన్నారు. ఈ కార్యక్రమం అయినా పార్టీ నుంచి వారి ద్వారానే జరుగుతుందన్నారు. నాయకులు కార్యకర్తలు వారిపై దృష్టి సాధించాలన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడిన వారికి అధిష్టానం సమర్పిస్తానం కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలోనే పుంగనూరు నియోజకవర్గం విలక్షణమైనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేషన్ నేరుగా పుంగనూరు పై దృష్టి సాధించారని ఆయన అన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన పందిళ్ళపల్లి అధ్యక్షులు కిషోర్ సాగిరాజు మాట్లాడుతూ ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన పుంగనూరు నియోజకవర్గ యువనాయకులు మాదిరాజు ప్రదీప్ రాజుకు ధన్యవాదాలు తెలిపారు.ఎల్లప్పుడూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, యువ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు, సీనియర్ నాయకులు మాదిరాజు లక్ష్మణ రాజు (పతి రాజు), మాజీ ఎమ్మెల్యే భక్తుడి గోపాల్,పురుషోత్తం రాజు, పూల చంద్రమౌళి, ఆవుల రామచంద్రయ్య, ఆయా పంచాయతీలకు చెందిన నూతన అధ్యక్షులు, నాయకలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి శైలజానాథ్‌కు మాతృ వియోగం

### సంతాపం తెలిపిన అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం క్రైమ్, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి, వైసీపీ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి సాకే గంగమ్మ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలియగానే వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయక్‌నగర్‌లోని శైలజానాథ్ ఇంటికి చేరుకుని గంగమ్మ మృతదేహానికి నివాళి అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

### పార్థివ దేహానికి నివాళులర్పించిన తలారి రంగయ్య

మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాతృమూర్తి సాకే గంగమ్మ (85) అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వై ఎస్ ఆర్ సి పి సమన్వయకర్త తలారి రంగయ్య అనంతపురం లోని వారి నివాసానికి చేరుకుని గంగమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.శోకతప్తులైన వారి కుటుంబసభ్యులకు తలారి రంగయ్య తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నివాళులర్పించిన వారిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ ఉన్నారు.





# మంత్రి నారా లోకేష్ తో విద్యార్థి యువజన సంఘాల నాయకులు చర్చలు

**రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్న యువజన నాయకత్వం**

**సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సవరణ చేస్తానని హామీ**

**పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణ విరమించుకోవాలనే అంశంపై సానుకూలంగా స్పందించిన నారా లోకేష్**

**ఉండవల్లిలో తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసిన విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర నాయకత్వం**

**ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ, పి డి ఎస్ ఓ, ఏఐవైఎఫ్**



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని ఉండవల్లి లోని తన నివాసంలో ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు పిడిఎస్ఓ ఎన్ఎస్యుఐ ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకత్వం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యాసంస్థలలోకి విద్యార్థి సంఘాలు అనుమతించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సర్కులర్ ని వెనక్కి తీసుకొని కొన్ని సవరణలు చేస్తామని నారా లోకేష్ తెలిపారని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిల పేరుతో రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలో కానీ డిగ్రీ కళాశాలలో కానీ ఏ విద్యార్థికైనా సర్టిఫికెట్లు ఇవ్వకపోయినా ఎగ్జామ్ ఫీజు కట్టించుకోక పోయినా తమ దృష్టికి తీసుకువస్తే ఆ కళాశాలను వెంటనే సీజ్ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రానున్న విద్యా సంవత్సరంలో రద్దు చేస్తామని తెలిపారు. డిగ్రీ అడ్మిషన్లను రానున్న విద్యా సంవత్సరంలో మే నెలలోపు నోటిఫికేషన్ విడుదల చేసి అడ్మిషన్లు ప్రారంభించి ఆఫ్లైన్, ఆన్లైన్లో జాయిన్ అయ్యేవిధంగా ఏర్పాటు చేస్తామన్నారు. డిగ్రీ అకాడమిక్ ఇయర్ క్యాలెండర్ ఈ డిసెంబర్ చివరి లోపు ప్రకటిస్తామని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్స్ విద్యార్థులకు మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. ఖాళీగా ఉన్నటువంటి వార్డెన్ ట్యూటర్ కమాటి పోస్టులు కూడా త్వరలో భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 4 వేలకు పైచిలుకు త్వరలో భర్తీ చేయడానికి శ్రీకారం చుట్టామని విద్యార్థి యువజన సంఘాల నాయకులకు తెలియజేశారు. జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని తీసుకొచ్చిన డిమాండ్ రాష్ట్ర ముఖ్య మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో మూసివేసిన ప్రాథమిక పాఠశాలలో డేటాను పూర్తిగా సేకరించి సాధ్యమైనంత త్వరగా వాటిని సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో లక్షల రూపాయలు ఫీజులు దండుకొని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా ఉన్న ఏ విద్యాసంస్థ అయినా మా దృష్టికి తీసుకువస్తే వాటిపైన కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలో కొనసాగించాలని తీసుకొచ్చిన చర్చలో త్వరలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పిపిపి విధానాన్ని రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు తీసుకువచ్చిన డిమాండ్ ను, 107, 108 జీవోలను రద్దు అంశంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి



నారా లోకేష్ ఈ అంశం పైన ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులలో చేయలేమని తెలిపారన్నారు. దీనిపైన విద్యార్థి సంఘాలుగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.రాష్ట్రంలో విద్యా రంగంలో ఉన్న పలు సమస్యలపై విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తో సుదీర్ఘంగా రెండు గంటల పాటు విద్యార్థి యువజన సంఘాల నాయకులు చర్చించారని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు, నాసర్ జి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, ప్రసన్న కుమార్ ,పీడీఎస్యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి భాస్కర్, వినోద్, పీడీఎస్ఓ రాష్ట్ర కోశాధికారి భాను, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ కరీం ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి యుగంధర్ రాజేంద్ర బాబు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కుల్లాయి స్వామి మస్తాన్ సాబీర్ నాగరాజు పిడిఎస్సి రాష్ట్ర నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలో ని ముఖ్య మైన సమస్య ల గూర్చి మంత్రుల కి వినతి పత్రం అందించిన రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణ రావు









**మెట్టుపల్లి, నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్,** కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వడ కృష్ణారావు ఈ రోజు రాష్ట్ర మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనులు, భవిష్యత్ అవసరాల కోసం చేపట్టాల్సిన కొత్త ప్రాజెక్టుల గురించి సమగ్రంగా వివరించిన జువ్వడి కృష్ణారావు , కోరుట్ల ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అత్యవసరమని మంత్రులకు తెలియజేశారు.జువ్వడి కృష్ణారావు వినతి పత్రాన్ని మంత్రులు స్వీకరించి, కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు కృష్ణారావు ని మంత్రులు అభినందించినట్లు సమాచారం

## ఈనెల తెలంగాణ 25న గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

**రాయికల్ పట్టణం,నవంబర్21, ( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్? నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది పంచాయతీరాజ్? చట్టం-2018 సవరణ దృష్ట్యా గత పంచాయతీ ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లన్నీ ఈసారి మారతాయని తెలిపింది. ఎన్నికల్లో 50 శాతం మేరకు రిజర్వేషన్లు, మిగిలిన 50 శాతం జనరల్ కేటగిరీ స్థానాలుంటాయి. 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే ఎస్?ఈఈఈ పీసీ,2024 ప్రకారం బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలి

ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కేటాయించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా పంచాయతీ ఎన్నికల




నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేస్తే ఈ నెల 24న హైకోర్టులో విచారణ పూర్తికాగానే 25వ తేదీన షెడ్యూల్ ప్రకటించాలని ఎస్?ఈసీ భావిస్తోంది

3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళిక సిద్ధం చేసింది డిసెంబరు 17 వరకు వార్డు సభ్యులు, సర్పంచ్?ల ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది రాష్ట్రంలో 12,760 పంచాయతీలు, 1,13,288 వార్డులు ఉన్నాయి మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి అదేరోజున ఫలితాలు ప్రకటించేలా ఎస్ఈసీ ఏర్పాట్లు చేస్తోంది

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిన ఉన్నతాధికారులు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు

ఓటర్ జాబితాలో తప్పులను సరిదిద్దే ప్రక్రియ నిన్న ప్రారంభించారు ఈనెల 23న ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నా రు బ్యాలెట్ బాక్సులు ఇంకా తదితర ఎన్నికల సామగ్రిని ఇదివరకే ఎన్నికల సంఘం సేకరించింది

బీసీ రిజర్వేషన్లపై కోర్టులో వివాదం తేలిన తర్వాతే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది.

## బీసీ మహిళ ఇనుగుర్తి సరిత చేస్తున్న నిరాహారదీక్షకు మద్దతు తెలిపిన నియోజకవర్గం బిసి జేఏసీ నాయకులుపుప్పాల లింబాద్రి




**మెట్టుపల్లి, నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్** అడవి రేగుంటలో బీసీ మహిళ ఇనుగుర్తి సరిత చేస్తున్న నిరాహారదీక్షకు మద్దతు తెలిపిన నియోజకవర్గం బిసి జేఏసీ ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి బిసి జేఏసీ కన్వీనర్ తోగిటి అంజయ్య జిల్లా నాయకులు బొమ్మెన శంకర్ అందే మారుతి దోమకొండ రమేష్ గోపన వేణి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా లింబాద్రి అంజయ్య లు మాట్లాడుతూ దాదాపు 11 రోజుల నుండి సరిత గారు నిరాహార దీక్ష చేసిన అధికారులు గానీ మరియు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం చాలా విచారకరమని సోమవారం రోజున మెట్పల్లిలో పెద్ద ఎత్తున బిసి జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల తోపాటు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతమని తెలిపారు సోమవారం లోపు సరిత గారిని వివోఏ విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గౌరవనీయులు జువ్వాడి నరసింహారావు గారు దాదాపు రెండు సంవత్సరాల క్రితం డ్యూటీలోకి తీసుకోవాలని జిల్లా అధికారులను కోరగా వెంటనే జిల్లా అధికారులు జైన్ కమ్మని ఆర్డర్ ఇవ్వగా రేగుంటలో ఉన్నటువంటి అగ్రవర్ణాలకు చెందిన కొందరు నాయకులు జైన్ కాకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని ఒకవేళ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం లోపు సరిత ని జాయిన్ చేయకపోతే వచ్చే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

## మల్లాపూర్ లోని మోడల్ స్కూల్ లో జరిగే న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొననున్న జిల్లా న్యాయమూర్తులు




**మల్లాపూర్ నవంబర్ 21, రిపబ్లిక్ న్యూస్:-** జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న ప్రభావతి మరియు అదనపు జిల్లా న్యాయమూర్తి యస్. నారాయణ రేపు శనివారం మల్లాపూర్ లోని మోడల్ స్కూల్ లో జరిగే న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొంటున్నారని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మల్లాపూర్ మోడల్ స్కూల్ లో ఏర్పాట్లు పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ, మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జరిగే ఇట్టి సదస్సులో జిల్లా న్యాయమూర్తులతో పాటు మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరావు, మెట్ పల్లి, కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జిలు యన్. అరుణ్ కుమార్, కె. పావని, ఆర్డీవో యన్. శ్రీనివాస్, డియస్పి ఎ. రాములు, బార్ అసోసియేషన్ సభ్యులు , మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్సై రాజు తదితరులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొననున్నారని తెలిపారు . ఇట్టి సదస్సులో తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంక్షేమ చట్టం పై న్యాయమూర్తులు ప్రసంగిస్తారని తెలిపారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, సీనియర్ న్యాయవాది ఏలేటి రామ్ రెడ్డి ఉన్నారు.

## విజయవంతంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



**మెట్టుపల్లి, నవంబర్ 21 రిపబ్లిక్ న్యూస్:-** జన విజ్ఞాన వేదిక జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతమైనట్టు మండల కోఆర్డినేటర్ సీర్న%శీ%చ రవీందర్ ,పుప్పాల నాగన్న లు తెలిపారు.. మెట్పల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్ష రాసినట్టు వారు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్ష నిర్వహణలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రథమ ,ద్వితీయ స్థానాలను సోషల్ వెల్ఫేర్ పాఠశాల పెద్దాపూర్ ,ఉన్నత పాఠశాల జగ్గసాగర్ ఎంపికైనట్టు నిర్వాహకులు తెలిపారు..లి ఈ కార్యక్రమంలో బాసరాములు ,మోహన్, వెంకటేశ్వరరావు, మురళి, గన్నారం నరసింహ చారి పాల్గొన్నారు..

## కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం..



**జగిత్యాల నవంబర్ 21: రిపబ్లిక్ న్యూస్,** తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కోడళ్ళకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల పట్టణం, బీర్పూర్, మల్యాల, పెగడపల్లి, గొల్ల పల్లి మండలాలకు చెందిన వివిధ గ్రామాల కొడుకులు, కోడళ్ళను వారి వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుల పై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా, నిరాదరణ కు గురి చేస్తే వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ రెవిన్యూ డివిజనల్ అధికారి 6 నెలలకు పైగా జైలు శిక్ష వేస్తారని, తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని హితభోదలు చేస్తూ హెచ్చరించారు. ధీంతో ఒప్పంద పత్రాలు రాసిచ్చి వెంట తీసుకెళ్లారు. కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. హన్మంత్ రెడ్డి, వెల్మల ప్రకాష్ రావు,ఇంద్రయ్య, కరుణ,లు పాల్గొన్నారు.